1st Year Happy Work Anniversary.

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 48 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 5 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 5 Marchi 2025 PAGES : 8 PRICE : 5/-

## వీసీల రాజీనామాలపై
# దుమారం

మండలిలో లోకేష్ - బొత్స
బెదిరించి రాజీనామాలు చేయించారన్న బొత్స
వీసీల రాజీనామా లేఖల్లో
'బెదిరించినట్లు' అనే పదం లేదన్న లోకేశ్




**అమరావతి**

రాష్ట్రంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ల రాజీనామాలపై మంత్రి లోకేష్,.మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణల మధ్య మంగళవారం శాసన మండలిలో వాడీవేడీ చర్చ జరిగింది. అనంతరం బొత్స సత్యనారాయణ అసెంబ్లీ బయట మీడియా పాయింట్‌లో వైయస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీలతో కలిసి ఆయన మాట్లాడుతూ.. వీసీలతో బలవతంగా రాజీనామాలు చేయించారనే ఆరోపణలపై విచారణకు సిద్దమంటూ సవాల్ చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధారాలు చూపగానే ఎందుకు వెనక్కివెళ్ళారో చెప్పాలని - మిగతా3లో



## విశ్వసనీయ భాగస్వామిగా భారత్

- 'మన దేశానికి ఈ పని చేయగల సత్తా ఉంది
- మీా అందరూ (పరిశ్రమ) సత్తా ఉన్నవారు, ఇది మనకు మహత్తర అవకాశం
- ప్రపంచం అంచనాలను కేవలం ఒక వీక్షకునిగా మన పరిశ్రమ చూడరాదని కోరుకుంటున్నా
- ప్రభుత్వం గడచిన పది సంవత్సరాలుగా పరిశ్రమతో కలసి పని చేస్తున్నది
- ప్రధాని నరేంద్ర మోడీ

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో
# టీడీపీ క్లీన్ స్వీప్



- అప్పుడు 3, ఇప్పుడు 2...
- 2023లో 3 గ్రాడ్యుయేట్ స్థానాలు కైవసం చేసుకున్న టీడీపీ
- తాజాగా మరో రెండు స్థానాల్లో గెలుపు
- మొత్తం 5 గ్రాడ్యుయేట్ స్థానాలు టీడీపీ ఖాతాలోకే!

**అమరావతి**

గత కొన్నేళ్లలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా టీడీపీ జోరు మామూలుగా ఉండడంలేదు. 2023లో మూడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరిగితే... మూడు స్థానాలు టీడీపీనే కైవసం చేసుకుంది. ఇప్పుడు, తాజాగా రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరిగితే ఆ రెండింటినీ కూడా టీడీపీనే చేజిక్కించుకుంది. దాంతో రాష్ట్రంలోని ఐదు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలను సైకిల్ క్లీన్ స్వీప్ చేసింది. తాజాగా జరిగిన - మిగతా3లో



## ట్రంప్ ప్రతీకార సుంకాల ప్రకంపనలు

- ట్రంప్ సుంకాల దెబ్బకు కుదేలయిన అమెరికా మార్కెట్లు
- ఇప్పటికే చైనా ఉత్పత్తులపై 10 శాతం ప్రతీకార సుంకాలు విధించిన ట్రంప్ తాజాగా 20 శాతానికి పెంచడం తెలిసిందే.
- ఫెంటనిల్ డ్రగ్స్ అక్రమ రవానాను అడ్డుకోవడంలో బీజింగ్ విఫలమవడం వల్లే ఈ నిర్ణయం

# వైసీపీ హానీకరం

**పేదవాడి బువ్వ లాక్కున్నందుకు 11 స్థానాలే వచ్చాయి: పయ్యావుల కేశవ్**

- సభలో పయ్యావుల సీరియస్ కామెంట్స్
- వైసీపీ ఎమ్మెల్యేలపై పయ్యావుల కేశవ్ విమర్శలు
- అసెంబ్లీకి రాకుండా బయట ఉండి విమర్శలు గుప్పిస్తున్నారని మండిపాటు
- గత లోపాలను ఎత్తి చూపుతారనే ముఖం చాటేస్తున్నారని విమర్శ



**అమరావతి**

వైసీపీ ఎమ్మెల్యేలపై ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ విమర్శలు గుప్పించారు. అసెంబ్లీకి రాకుండా బయట ఉండి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారని విమర్శించారు. ఉన్నవి లేనివి కల్పించి దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీకి వస్తే గత లోపాలను ఎత్తి చూపుతారనే ముఖం చాటేస్తున్నారని అన్నారు. చేసిన పాపాలు వెంటాడటం వల్లే అసెంబ్లీ రాలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల పాలనలో వైసీపీ ఆర్థిక విధ్వంసం సృష్టించిందని పయ్యావుల అన్నారు. ఆనాడు ప్రతిపక్షాల గొంతు నొక్కడం పైనే దృష్టి సారించారని విమర్శించారు. పేదవాడి బువ్వ లాక్కున్నందుకు 11 స్థానాలకే పరిమితమయ్యారని అన్నారు. బడ్జెట్ లో వెలిగొండ ప్రాజెక్ట్ కు నిధులు కేటాయించలేదని అంటున్నారని... ప్రాజెక్ట్ పూర్తయిందని, జాతికి అంకితం చేశామని వైసీపీ హయాంలో చెప్పుకున్నారని గుర్తు చేశారు. పూర్తయిన ప్రాజెక్ట్ కు కేటాయింపులు ఎలా చేస్తారని ఎద్దేవా చేశారు. వైసీపీపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సభలో సంచలన కామెంట్లు చేశారు. బడ్జెట్‌పై రిప్లై ప్రారంభించిన మంత్రి.. - మిగతా3లో



# పోసానిపై 20కు పైగా కేసులు

**స్టేషన్స్ టూర్ లో కృష్ణమురళి**
**పోసానిపై మరో కేసు నమోదు!**

**విజయవాడ**

సినీ నటుడు పోసాని కృష్ణమురళిపై ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పోలీసులు కేసు నమోదయ్యాయి. నరసరావుపేట, బాపట్ల, అనంతపురం, శ్రీకుకుళం, విజయవాడ వంటి చోట్ల కేసులు నమోదయ్యాయి. దాదాపు 30కి పైగా ఫిర్యాదులు నమోదయ్యాయి. అయితే ఇందులో పథ్నాలుగు కేసులు నమోదయినట్లు చెబుతున్నారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకూ పోసాని కృష్ణమురళిపై వరస కేసులు నమోదు కావడంతో ఆయన ఇప్పట్లో బయటకు వచ్చే అవకాశం లేదంటున్నారు. ఒకదాని తర్వాత మరొక కేసు పోసాని మెడకు చుట్టుకుంటుంది.గత వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు పోసాని కృష్ణమురళి చేసిన కామెంట్స్ - మిగతా3లో



## పనిప్రదేశాల్లో పాలివ్వడాన్ని అవమానంగా చూడొద్దు

- మహిళల గౌరవానికి భంగం కలిగించే పద్ధతులను త్యజించాలని స్పష్టం
- పాలిచ్చే తల్లలుకు తమ బిడ్డ సంరక్షణలో అది భాగమని, దాన్ని అందరూ గౌరవించాలి
- అది వారి హక్కు కూడా కాబట్టి బహిరంగ ప్రదేశాల్లో, పనిప్రదేశాల్లో తల్లి బిడ్డకు పాలివ్వడాన్ని తప్పుపట్టొద్దు

# మార్చి నెలలోనే డీఎస్సీ నోటిఫికేషన్

- వైసీపీ హయాంలో ఒక్క టీచర్ పోస్టునూ భర్తీ చేయలేదని విమర్శ
- టీడీపీ పాలనలోనే 70 శాతం ఉపాధ్యాయ నియామకాలు అన్న లోకేశ్
- వర్గీకరణపై త్వరలోనే వన్ మ్యాన్ కమిషన్ నివేదిక రాబోతోందని వెల్లడి
- శాసన మండలిలో సభ్యుల ప్రశ్నకు మంత్రి నారా లోకేశ్ సమాధానం
- డీఎస్సీ నోటిఫికేషన్‌పై లోకేష్ కీలక ప్రకటన



**అమరావతి**

డీఎస్సీ నోటిఫికేషన్‌పై మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన చేశారు. మంగళవారం ఉదయం ఐదవ రోజు ఏపీ శాసనమండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రశ్నోత్తరాల సమయంలో డీఎస్సీపై సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేష్ సమాధానం ఇచ్చారు. ఎట్టిపరిస్థితుల్లో మార్చి నెలలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు స్పష్టం చేశారు. గత టీడీపీ ప్రభుత్వంలోనే ఉపాధ్యాయ నియామకాలు చేపట్టామని గుర్తు చేశారు. తిరిగి ఈ ప్రభుత్వంలో - మిగతా3లో

# వైసీపీ హానీకరం..

-మొదటిపేజీ తరువాయి

వైసీపీపై సీరియస్ వ్యాఖ్యలు చేశారు. అలాగే రాష్ట్ర పరిస్థితిపై ప్రజెంటేషన్ ఇచ్చారు. అంతే కాకుండా నాటి, నేటి ప్రభుత్వాల మధ్య తేడాలను చెప్పారు. బాలయ్య డైలాగ్స్ చెబుతూ ఇరు ప్రభుత్వాల మధ్య వ్యత్యాసాలను సభ ముందు ఉంచారు మంత్రి పయ్యావులు. వైసీపీ సమాజానికి హానికరం అంటూ కామెంట్స్ చేశారు. సిగరెట్ పెట్టెల మీద స్టాట్యూరీ వార్నింగ్ ఇచ్చినట్టుగా.. వైసీపీ సమాజానికి హానీకరం అంటూ పదే పదే చెప్పాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. సభకు రాకుండా డ్రాప్ అవుట్ ఎమ్మెల్యేలు బయట కూర్చొని విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.

గత ప్రభుత్వం గురించి పదే పదే ప్రస్తావించడం దేనికని ప్రశ్నిస్తున్నారన్నారు. వైసీపీ హానికరం అనే విషయాన్ని ఇప్పటికే ప్రజలు గుర్తించారని.. అందుకే ఆ పార్టీని 11 స్థానాలకు పరిమితం చేశారని తెలిపారు. బక్కోడి బువ్వను లాక్కొని బలిసిపోదామంటే కుదరదని.. గత ప్రభుత్వం బక్కోడి బువ్వను లాక్కొనే ప్రయత్నం చేసింది కాబట్టే.. ప్రజలు కూటమికి అనుకూలంగా అద్భుతమైన తీర్పు ఇచ్చారని చెప్పుకొచ్చారు. "లిక్కర్ , సిగరెట్ పై వేసే స్టాట్యటరీ వార్నింగ్‌లాగా వైసీపీ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఈ విషయాన్ని శాసన సభ్యులు జనం లోకి తీసుకువెళ్ళాలి. మీరు అనుమతిస్తే నా సమయం తగ్గించుకొని వైసీపీ వారు ఏం మాట్లాడుతారో మాట్లాడమనండి. జీత భత్యాలు, అప్పులు, వడ్డీలకు వచ్చే ఆదాయం సరిపోతుంది అది కూడా 1శాతం లోటు ఉంది ... దీనిలో కమిటెడ్ ఎక్సపెండీచర్ చూపలేదు. అప్పు చేయడం తప్పుకాదు... చేసిన అప్పు క్యాపిటల్ ఇన్వెష్టమెంట్‌లో చేయాలి... ప్రోడక్టవిటీ పెంచాలి. చంద్రబాబు ఉన్నప్పుడు వ్యవసాయ రంగం 16 శాతం.... సేవల రంగం 12 శాతం ఉండగా.. . జగన్ వచ్చాక వ్యవసాయం, సేవల రంగం 3 శాతం పడిపోయింది. ఈ మూడు శాతం ఉంటే 76 వేల కోట్లు అదనంగా వచ్చేది. అధికారులను అందరికి ఇదే డైరెక్షన్‌లో ముందుకు వెళ్లే లా చూడాలిని కోరుతున్నా. అప్పుపుట్టే సామర్ధ్యం పెరిగితే ప్రాజెక్టులపై పెట్టుబడి పెట్టే శక్తి పెరుగుతుంది. 2014-19 మధ్య ఇరిగేషన్‌లో 40వేల కోట్లు ఖర్చు పెట్టారు. విడిపోతే పడిపోతాం అని అనుకున్నాం అయితే చంద్రబాబు



నిలబెట్టాడు పరుగుపెట్టించారు. గత అయిదేళ్లలో వైసీపీ ఏం చేసింది. రాయలసీమ, ఉత్తరాంధ్ర నుంచి నీటి కోసం విజ్ఞప్తులు వచ్చేవి. అయితే ఇప్పుడు కృష్ణ, గుంటూరు, ఉభయగోదావరి జిల్లల నుంచి వస్తున్నాయి" అని మంత్రి తెలిపారు.

ఆర్థిక పరిస్థితిపై ప్రజెంటేషన్..

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై సభలో ప్రజెంటేషన్ ఇచ్చారు పయ్యావుల. వచ్చే ఆదాయమెంత.. పెడుతున్న ఖర్చులు ఎంత అంటూ ప్రజెంటేషన్ ద్వారా వివరణ ఇచ్చారు. రాష్ట్రానికి రూ.154065 కోట్ల రూపాయల ఆదాయం ఉంటే.. ఖర్చు రూ.154971 కోట్ల రూపాయలుగా ఉందన్నారు. రాష్ట్రాన్ని ఇంతటి ఆర్థిక దుస్థితిలోకి నెట్టేసి వెళ్లిపోయింది గత ప్రభుత్వం అంటూ మండిపడ్డారు. వచ్చే ఆదాయం అంతా.. బొటాబోటిగా ఖర్చులకు సరిపోతుందన్నారు. బయట ఉండి ఏదేదో కామెంట్లు చేసే బదులు.. సభకు వచ్చి చెప్పొచ్చుగా అని హితవుపలికారుర. "స్పీకర్ అనుతిస్తే.. నా టైమ్ తగ్గించుకుని వారికి మాట్లాడే సమయం ఇస్తాను. అయినా వారు సభకు రాలేరు.. కారణం వాళ్లు చేసిన ఆర్థిక విధ్వంసం" అంటూ పయ్యావుల వ్యాఖ్యలు చేశారు.

**సభలో బాలయ్య డైలాగ్స్**

అలాగే గత ప్రభుత్వం, ప్రస్తుతవ ప్రభుత్వం మధ్య తేడాలను వివరిస్తూ బాలయ్య కామెంట్లను సభలో ప్రస్తావించారు మంత్రి. బోత్ ఆర్ నాట్ సేమ్ అంటూ సభలో నాటి, నేటి ప్రభుత్వాల మధ్య తేడాను వివరించారు. వైసీపీ సంపద సృష్టి వేరని.. కూటమి సంపద సృష్టి వేరన్నారు. వైసీపీ సంపద వారి కుటుంబాల కోసం అయితే.. కూటమి సంపద సృష్టి సమాజం కోసమని చెప్పుకొచ్చారు. బాలయ్య మాటల్లో చెప్పాలంటే.. బోత్ ఆర్ నాట్ సేమ్ అని అన్నారు. ఎక్సైజ్, గనులు, ఇసుక ఆదాయం దారి మళ్లలేదా అని ప్రశ్నించారు. దేశ, రాష్ట్ర రాజకీయాల్లో ఎన్ని కూటములు చూశామని.. కానీ చంద్రబాబు-పవన్ కళ్యాణ్ మధ్య ఉన్న సఖ్యత చూసి అసెంబ్లీ డ్రాప్ అవుట్ల కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని విమర్శించారు. ఇక ప్రధాని నరేంద్ర మోడీతో ఉన్న రిలేషన్స్ చూసి.. కుళ్లు కుంటున్నారని తెలిపారు. ఈ బంధానికి పునాది రాష్ట్రం.. రాష్ట్ర శ్రేయస్సు.. రాష్ట్ర భవిష్యత్తు.. ఇందులో రాజకీయ కారణం లేదని.. స్వార్థ ప్రయోజనాలు లేవని స్పష్టం చేశారు.

**ఇంత వడ్డీనా.. వీళ్లనేమనాలి..**

9 శాతానికి మించి ఉన్న అప్పులను గుర్తించామని.. దాదాపు 141 రుణాలు ఉన్నాయన్నారు. కొన్ని దాదాపు 13.4 శాతం వరకు వడ్డీకి తెచ్చారని తెలిపారు. 9 శాతం.. 10 శాతం.. 11 శాతం.. 12 శాతం.. ఇలా పెంచుకుంటూ పోతూ ఏకంగా 13.4 శాతానికి అప్పులు తీసుకొచ్చారంటే.. వీళ్లనేమనాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ పవర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ అనే సంస్థ ద్వారా గత ప్రభుత్వం అప్పు తీసుకుందని.. ఈ రోజుకు ఆ సంస్థకు 154 కోట్ల రూపాయల మేర అప్పు ఉందన్నారు. ఈ అప్పును 13.4 శాతం మేర వడ్డీకి తెచ్చారని తెలిపారు. అంటే సంవత్సరానికి ఈ అప్పుపై వడ్డీనే 20.60 కోట్ల రూపాయల మేర చెల్లింపులు జరపాల్సి వస్తుందని.. ఇప్పుడు తాము బ్యాంకర్లతో సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడించారు. బ్యాంకర్లు అంగీకరిస్తే.. ఆ వడ్డీ రేటు 9 శాతానికి తగ్గుతుందన్నారు. అప్పుడు ప్రభుత్వం చెల్లించాల్సిన వడ్డీ 13.83 కోట్లు రూపాయలుగా ఉంటుందని వివరించారు. అంటే ఈ ఒక్క రుణం మీదే 6.76 కోట్ల రూపాయల మేర భారం తగ్గుతుందన్నారు. ఇలా 1 లక్ష కోట్ల రూపాయల అప్పు మీద వడ్డీ రేట్లు తగ్గితే.. రాష్ట్ర ఖజానాపై భారం ఎంత వరకు తగ్గుతుందో ఆలోచించాలన్నారు. బ్యాంకర్లతో నెగోషియేషన్స్ మొదలయ్యాయని.. ఈ నెలాఖరుతో వడ్డీ రేట్లు తగ్గించగలమని ఆశాభావంతో ఉన్నామని చెప్పారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ క్లీన్ స్వీప్

-మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి తన సత్తా చాటింది. కూటమి మద్దతు ఇచ్చిన అన్ని స్థానాల్లో ఆ యా అభ్యర్థులు విజయాన్ని అందుకున్నారు. అంతేకాదు.. కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థులు 65 శాతానికి పైగా ఓట్లు నమోదయ్యాయి. సాధారణ ఎన్నికల్లో కూటమికి ఓటరు పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. వాటి అనంతరం రాష్ట్రంలో జరిగిన తొలి ఎన్నికలు.. వీటిలో సైతం కూటమి ఘన విజయం సాధించింది. కూటమి అధికారం చేపట్టి.. జస్ట్ ఎనిమిది నెలల తర్వాత వచ్చన ఈ ఎన్నికల్లో ప్రజలు ఏక పక్ష తీర్పు ఇవ్వడం ద్వారా చంద్రబాబు సారథ్యంలోని ప్రభుత్వానికి మద్దతు ఇచ్చినట్లు అయింది.

టీడీపీ అభ్యర్థులు పోటీ చేసిన రెండు స్థానాల్లో వారు తిరుగులేని మెజార్టీతో గెలుపొంది రికార్డు సృష్టించారు. నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో 67 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో జరిగిన ఈ ఎన్నికల్లో 8 నెలల పాలనను దీవించేలా తీర్పు వచ్చిందనే ఓ చర్చ సైతం సాగుతోంది. 2024లో జరిగిన ఎన్నికల్లో 57 శాతం ఓట్ షేర్ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే.. నేడు అంతకు మించి అంటే.. 65 శాతంపైగా ఓట్ షేర్‌తో ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం లభించింది.

ఉమ్మడి కృష్ణా - గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాకు1,45,057 ఓట్లు పోలవడం ద్వారా మొత్తం ఓట్లలో 67.51 శాతానికి పైగా సాధించారు. ఇంకా చెప్పాలంటే.. 82,320 ఓట్ల భారీ మెజారిటీతో ఆయన ఘన విజయం సాధించారు. ఇక ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి కూటమి తరఫున బరిలో నిలిచిన పేరాబత్తుల రాజశేఖర్ 1,24,702 ఓట్లు పొందారు. అంటే మొత్తం ఓట్లలో 62.59% పైగా ఆయన సాధించారు. ఇంకా



చెప్పాలంటే..77,4610 ఓట్లపైగా పోలై.. భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు.

2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఉభయ గోదావరి జిల్లాల్లో 59.28 శాతం ఓట్ షేర్ కాగా.. నేడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరింత పెరిగి 62.59 శాతం ఓట్ షేర్‌కు చేరింది. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కృష్ణా - గుంటూరు జిల్లాల్లో 58.19 శాతం ఓట్ షేర్ రాగా.. తాజాగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో అది భారీగా పెరిగి 67.51 శాతం ఓట్ షేర్‌కు చేరింది. గత ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల్లో సాధారణ ఎన్నికల్లో 58 శాతం ఓట్ షేర్ రాగా...నేడు 65 శాతం ఓట్ షేర్‌ను కూటమి సాధించింది. తాజా గెలుపుతో మొత్తం 5 పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో 5 గురూ కూటమి అభ్యర్థులే ఉన్నారు.

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 3 పట్టభద్రుల స్థానాలు గెలిచిన కూటమి...నేడు మరో రెండు స్థానాలను గెలుచుకొని.. 5 స్థానాలకు ఏగబాకింది. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీల్లో వైసీపీ మద్దతు ఇచ్చిన వారికి మూడవ స్థానం దక్కింది. అంతేకాదు.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పోటీ చేసే ధైర్యం వైసీపీ చేయలేక పోయింది. వైసీపీ మద్దతు కారణంగా పీడీఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావు మరింత నష్ట పోయారు. వైసీపీ మద్దతు ప్రకటించిన తరువాత మరింత కసిగా తరలి వచ్చి వైసీపీకి వ్యతిరేకంగా.. కూటమికి మద్దతుగా పట్టభద్రులు ఓటు వేశారు. 8 నెలల్లో చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజల నమ్మకం మరింత పెరిగిందనడానికి ఈ ఫలితాలే నిదర్శనమని స్పష్టమవుతోంది.

# ప్రభుత్వ ప్రచారానికి ప్రైవేట్ ఏజెన్సీలు

**విజయవాడ :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాలు, పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను ప్రభుత్వం ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించనుంది. అందుకోసం ఏజెన్సీ నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. దరఖాస్తు చేసుకునేందుకు మార్చి 11వ తేదీన తుది గడువుగా నిర్ణయించింది. గడువులోగా దరఖాస్తు చేసుకున్న ఏజెన్సీల్లో ఒక దాన్ని ఎంపిక చేయనుంది.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ప్రభుత్వ పాలనపై ప్రజల్లో ప్రచారం చేసేందుకు సమర్థవంతమైన ప్రైవేట్ ఏజెన్సీని నియమించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే కమ్యూనికేషన్ ఏజెన్సీ ఎంపిక కోసం రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. దరఖాస్తుకు మార్చి 11వ తేదీని తుది గడువుగా నిర్ణయించింది. దరఖాస్తు చేసుకోవాల్సిన ఏజెన్సీలకు కొన్ని నిబంధనలను నిర్దేశించింది.ఆసక్తిగల ఏజెన్సీలు ఏడాదికి రూ.50 కోట్లు చొప్పున గత మూడేళ్ల టర్నోవర్ కలిగి ఉండాలి. అలాగే కనీసం 100 మంది జర్నలిజం, మీడియాలో నిష్ణాతులైన ఉద్యోగులు ఉండాలనే నిబంధనలు విధించింది. వీటితో పాటు సమాచార శాఖ అధికారులు పలు నిబంధనలు పెట్టారు. ఈ నిబంధనలకు సరిపోయిన ఏజెన్సీలు మాత్రమే ప్రభుత్వానికి ప్రచారం చేసేందుకు దరఖాస్తు చేసుకోవడానికి వీలుంటుంది. ఆ నిబంధనలు లేకపోతే, అటువంటి ఏజెన్సీలు తిరస్కరణకు గురవుతాయి. ప్రభుత్వ పథకాల ప్రచారం కోసం ఏటా వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంటారు. అయితే జనవరిలోనే కమ్యూనికేషన్ ఏజెన్సీ ఏర్పాటుపై ప్రకటన విడుదల చేసినప్పటికీ, పరిపాలన పరమైన అంశాల్లో సరవణలు చేసి మళ్లీ తాజాగా నోటిఫికేషన్ జారీ చేశారు.ఎంపికైన ఏజెన్సీ ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయాలి. అలాగే ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలి. సంప్రదాయ మీడియాతో పాటు దురదర్శన్, రేడియో, సోషల్ మీడియా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం చేయాలి. తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషలతో పాటు ఇతర ప్రముఖ భాషల్లోనూ ప్రచారం నిర్వహించాల్సి ఉంటుంది. అలాగే ప్రభుత్వ పాలన, అభివృద్ధిపై కథనాలను ఆయా మీడియాల్లో వచ్చేలా చూడాలి.మీడియా కవరేజ్, ట్రాకింగ్, విశ్లేషణ చేయడంతో పాటు వివిధ శాఖలకు చెందిన వార్తలను మీడియా సంస్థలకు తెలియజేయాల్సి ఉంటుంది. అవసరం మేరకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు మీడియా ప్రముఖులతో ట్రిప్‌లను నిర్వహించాలి. సీఎంతో పాటు మంత్రులు, ఉన్నతాధికారుల ఇంటర్వ్యూలు ప్రముఖ వార్తా పత్రికలు, టీవీలు, ఎఫ్‌ఎం రేడియో చానళ్లలో వచ్చేలా చూడాలి. దేశ, విదేశాల్లోని మీడియా రంగ ముఖ్యులతో ప్రభుత్వ సమావేశాల గురించి తెలియజేయాలి. ప్రభుత్వ సానుకూల, ప్రతికూలతలపై ప్రజాభిప్రాయం సేకరించాల్సి ఉంటుంది. వాటికి అనుగుణంగా వ్యూహాలను సిఫార్సు చేయాల్సి ఉంటుంది.

## వీసీల రాజీనామాలపై దుమారం

-మొదటిపేజీ తరువాయి

డిమాండ్ చేశారు. దేశంలో స్వాతంత్రం వచ్చిన తరువాత ఎక్కడా, ఎప్పుడూ ఇలా వీసీలను బెదిరించి రాజీనామాలు చేయించిన ఘటనలు లేవని అన్నారు. గవర్నర్ నియమించిన విసి లని ఉన్నత విద్యా శాఖ మండలి చైర్మన్, కార్యదర్శులు ఏ విధంగా రాజీనామాలు చేయమని ఆదేశిస్తారు? ఒకేసారి 17 మంది వీసీలు రాజీనామా చేయడంపై జ్యుడీషియల్ విచారణ జరపాలని కోరాం. దీనిపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధారాలు చూపాలంటూ సవాల్ విసిరారు. తీరా సభలో అన్ని వివరాలను ముందుంచడంతో, దానిపై సమాధానం చెప్పలేక దబాయింపులు, బుకాయింపులకు దిగారు. పరుష పదజాలంతో దూషణలకు తెగబడ్డారు. వీసీలు తప్పు చేస్తే విచారించండి, వారిపై చర్యలు తీసుకోండి, ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ ప్రభుత్వం మారగానే వైస్ ఛాన్సలర్లతో బలవంతంగా రాజీనామాలు చేయించడం దారుణం. ఇది మొత్తం విద్యా వ్యవస్థకే కళంకం.

మండలిలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ..వీసీల రాజీనామా లేఖల్లో 'బెదిరించినట్లు' అనే పదం ఎక్కడా లేదు. వైకాపా ఆరోపణలపై నిగ్గుతేల్చేందుకు ప్రివిలేజ్ కమిటీకి పంపాలని మంత్రి లోకేశ్.. స్పీకర్‌ను కోరారు. వీసీల రాజీనామా లేఖల్లో 'బెదిరించినట్లు' అనే పదం ఎక్కడా లేదని లోకేశ్ స్పష్టం చేశారు. వైకాపా నియమించిన వీసీలకు బేసిక్ ఇంగ్లిష్ గ్రామర్ కూడా రాదని ఎద్దేవా చేశారు. వీసీల రాజీనామా లేఖల్లో బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయా? అని ప్రశ్నించారు. "రాజీనామా చేసిన ఒక వీసీ.. రాజారెడ్డి చెల్లెలి కోడలు. రాజీనామా చేసిన ప్రసాద్‌రెడ్డి.. వైకాపా కార్యకర్త. జగన్ పుట్టినరోజు వేడుకలు వర్సిటీలో చేసిన వ్యక్తి ఈ ప్రసాద్ రెడ్డి" అని పేర్కొన్నారు. పార్టీ కోసం సర్వేలు చేయించిన ఘనత ఆనాటి వీసీలదని లోకేశ్ వ్యాఖ్యానించారు.

## పోసానిపై 20కు పైగా కేసులు



-మొదటిపేజీ తరువాయి

నేడు ఆయన పాలిట శాపంగా పరిణమించాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తో పాటు వారి కుటుంబసభ్యులను దూషించిన కేసులు వరసగా నమోదయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో ఫిర్యాదులు చేసినా నాడు పోలీసులు కేసు నమోదు చేయలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వరస కేసులు పోలీసులు నమోదవుతున్నాయి. దీంతో పోసాని కృష్ణమురళిని ఏపీ అంతటా తిప్పుతూ జైళ్లను మార్చే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.ఇప్పటికే పధ్నాలుగు నుంచి పదిహేడు కేసులు నమోదయ్యాయి. రాజంపేట సబ్ జైలులో ఉన్న పోసాని కృష్ణమురళిని ప్రస్తుతం పీటీ వారెంట్ పై నరసరావుపేటకు తీసుకెళ్లారు. అక్కడి నుంచి మరొకచోటకు.. ఇలా ఏపీ అంతా ఆయనపై కేసులు నమోదు కావడంతో దాదాపు అన్ని సబ్ జైళ్లను చూపించే అవకాశముందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఒక కేసులో బెయిల్ వచ్చినా, మరొక కేసు రెడీగా ఉండటంతో ఆయన నాలుగు గోడల మధ్య నుంచి ఇప్పట్లో బయటకు వచ్చే అవకాశం లేదని న్యాయనిపుణులు సయితం అంగీకరిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పోసానిపై వివిధ స్టేషన్లలో 30 పైగా ఫిర్యాదులు పోలీసులకు అందాయి. వాటిల్లో 17 కేసులు నమోదయ్యాయి. లేటెస్ట్‌గా మూడు జిల్లాలకు చెందిన పోలీసు అధికారులు రాజంపేట జైలుకి వెళ్లారు. గుంటూరుజిల్లా నరసరావుపేట టూ టౌన్ పోలీసులు, అనంతపురం రూరల్, అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసులు.. పోసానిని తమకు అప్పగించాలని రాజంపేట జైలు అధికారులకు పీటీ వారెంట్లు అందించారు. పోసానిని అప్పగిస్తే తీసుకెళ్లేందుకు వాహనాలు కూడా సిద్ధం చేసుకున్నారట.మూడు జిల్లాల పోలీసులు ఒకేసారి రావడంతో.. ముందుగా పోసానిని ఎవరికి అప్పగించాలనే దానిపై రాజంపేట పోలీసులు ఉన్నతాధికారులతో చర్చించారు. నిబంధనలు పరిశీలించిన అనంతరం పోసానిని పల్నాడుజిల్లా నరసరావుపేట పోలీసులకు అప్పగించారు. వైద్య పరీక్షల అనంతరం పోసానిని నరసరావుపేటకు తరలించారు. వరుసగా కేసులు.. పీటీ వారెంట్లు పోసానిని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.పోసానితో పాటు వైసీపీ నేతలపై తీవ్రంగా మండిపడ్డారు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి. పోసాని ఒక మూర్ఖుడు. పోసాని లాంటి వాళ్లతో అప్పుడు తిట్టించి ఇప్పుడు గగ్గోలు పెడతారా? అని నిలదీశారు. తప్పు చేసిన వాళ్లను ఈ ప్రభుత్వం వదిలిపెట్టదన్నారుమొత్తం మీద పోసాని ఏపీ టూర్ వేయక తప్పదన్న సెటైర్లు సోషల్ మీడియాలో జోరుగా వినిపిస్తున్నాయి.

## మార్చి నెలలోనే డీఎస్సీ నోటిఫికేషన్



-మొదటిపేజీ తరువాయి

ఉపాధ్యాయ భర్తీ ప్రక్రియ జరుగుతుందని వెల్లడించారు. వర్గీకరణపై త్వరలోనే వన్ మ్యాన్ కమిషన్ నివేదిక ఇవ్వనుందని చెప్పారు. వైసీపీ హయాంలో ఒక్క టీచర్ పోస్టునూ భర్తీ చేయలేదని విమర్శించారు. టీడీపీ పాలనలోనే 70 శాతం ఉపాధ్యాయ నియామకాలు జరిగాయని మండలిలో మంత్రి లోకేష్ సమాధానం ఇచ్చారు. ఎట్టిపరిస్థితుల్లోనూ మార్చి నెలలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చే బాధ్యత కూటమి ప్రభుత్వానిదేనని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. డీఎస్సీ నోటిఫికేషన్ పై శాసన మండలిలో వైసీపీ సభ్యుల ప్రశ్నకు ఈరోజు మంత్రి సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. నిరుద్యోగ యువకులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. వారందరికీ సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ఒక్కసారి కూడా డీఎస్సీ నిర్వహించలేదు. ఒక్క టీచర్ పోస్టునూ భర్తీ చేయలేదు. దీనిపై వైసీపీ సమాధానం చెప్పాలి. ఉపాధ్యాయ నియామకాల్లో 1994 నుంచి చూస్తే.. 2,60,194 పోస్టులు భర్తీ చేశారు. అందులో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 1,80,272 పోస్టులు భర్తీ చేయడం జరిగింది. ఒక్క టీడీపీ హయాంలోనే 70 శాతం టీచర్ పోస్టులు భర్తీ చేయడం జరిగింది. నేను మంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు డీఎస్సీ ఫైల్ పైనే మొదటి సంతకం చేశాను. అందులో భాగంగానే 02-07-24 తేదీన టెట్ నిర్వహించడం జరిగింది. 4.27 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా 3.68 లక్షల మంది పరీక్షకు హాజరయ్యారు. 1.87 లక్షల మంది అర్హత సాధించారు. 03-10-24 నుంచి 21-10-24 వరకు టెట్ పరీక్షను పూర్తిచేయడం జరిగింది. వర్గీకరణపై వన్ మ్యాన్ కమిషన్ నివేదిక త్వరలోనే రాబోతోందని భావిస్తున్నాం. ఎట్టిపరిస్థితుల్లోనూ మార్చి నెలలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ సభ సాక్షిగా హామీ ఇస్తున్నా. ప్రతిపక్ష పార్టీ నేతలు నా శాఖకు సంబంధించి ప్రశ్నలు వేసి.. చర్చించేందుకు సిద్ధంగా లేరని, ఇది చాలా బాధాకరం. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకోవాలి" అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# పని కావాలంటే.. అమ్మగారి చెయ్యి తడపాల్సిందే !



**ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే పని చేయాలా**
**అర్జీదారులను బెదిరిస్తున్న తహశీల్దార్ ఆదిలక్ష్మి**
**ధ్రువీకరణ పత్రాల కోసం ప్రజల ప్రదక్షిణలు**
**అవినీతికి కేరాఫ్ సంతనూతలపాడు తహసీల్దార్ కార్యాలయం**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 4)**

మహిళలు అనగానే ఓర్పు, సహనం, దయా గుణాలకు మారుపేరుగా ఉంటారు....కాని కొందరు మహిళా అధికారిణిలు మాత్రం డబ్బు ఆశతో కన్నతల్లి అయినా సరే పని చేయించుకునేందుకు వారి కార్యాలయానికి వెళితే లంచం ముట్టజెప్పంది పని చేయని పరిస్థితులు లేకపోలేదు. అలాంటి కోవకే సంతనూతలపాడు తహశీల్దార్ ఆదిలక్ష్మి వస్తుందని మండల ప్రజలు బాహాటంగానే ఆరోపిస్తున్నారు. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న ఈ తహశీల్దార్ కార్యాలయంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెడితే ఆమె లీలలు బయటపడే అవకాశాలు ఉన్నాయని పలువురు ఆర్జీదారులు చెబుతున్నారు. పైసా ఇవ్వందే పని చేయని పరిస్థితి ఈ కార్యాలయంలో నెలకొందని కార్యాలయంలోని పలువురు అధికారులు చెబుతున్నారు. సదరు తహశీల్దార్‌కు అనుకూలంగా ఉన్న అధికారులకు మాత్రమే పని చేస్తూ మిగిలిన అధికారులకు పని చేయని పరిస్థితి ఉంది. ఓ అర్జీదారురాలు ఆమెపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిందని తనఇష్టం వచ్చినట్లు మాట్లాడారని వారు ఆరోపించారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే నీ పని చేస్తానా, వారికి నేను భయపడాలా అన్నట్లుగా ఆమె తీరు ఉందంటే ఆమె జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులకు ఏ స్థాయి విలువిస్తుందో అర్థం చేసుకోవచ్చు.... (తరువాయి 4లో...)

# ప్రకాశం

## దామచర్ల సత్య జన్మదిన వేడుకల ఫ్లెక్సీలు తొలగింపు

**అధికార పార్టీ నాయకుల ఫ్లెక్సీలకే దిక్కు లేదంటూ ప్రశ్నిస్తున్న టీడీపీ శ్రేణులు**
**డివైడర్ల ఆధునీకరణ పనులు కారణంగానే తొలగించామంటున్న మున్సిపల్ అధికారులు**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 4)**

ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య జన్మదిన వేడుకలు ఈ నెల 5వ తేదీన ఒంగోలులోనీ దామచర్ల వారి కంపెనీ వద్ద నిర్వహించనున్నారు. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగానే కాకుండా ఒంగోలులో కూడా అభిమానులు, టిడిపి శ్రేణులు భారీ ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అయితే ఈ ఫ్లెక్సీలను ఒంగోలు మున్సిపల్ అధికారులు తొలగించారు. దీంతో ఆగ్రహం చెందిన దామచర్ల సత్య అభిమానులు, టిడిపి శ్రేణులు మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ఫ్లెక్సీలకే అధికారులు అనుమతులు ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. అధి కార పార్టీ నాయకుల ఫ్లెక్సీలకే దిక్కు లేకపోతే సామాన్యులు ఏ విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవాలని ప్రశ్నించారు. (తరువాయి 4లో...)






## 8న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మార్కాపురం పర్యటన



**ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 4)**

ఈ నెల 8వ తేదీ శనివారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్కాపురం పట్టణానికి విచ్చేయనున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్థానిక అధికారులతో కలిసి తర్లుపాడు రోడ్ లోని సాయి బాలాజీ స్కూల్ వద్ద ఉన్న హెలిప్యాడ్‌ను, సభ ప్రాంగణ స్థలమైన ఎస్‌వికెపి కాలేజ్ గ్రౌండ్‌ను పరిశీలించారు. తదనంతరం పట్టణంలోని జవహర్ నగర్‌లో గల క్యాంప్ కార్యాలయంలో మార్కాపూరం పట్టణ, మార్కాపురం మండల నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, బూత్ కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)







# పంట నమోదు చేయించుకోవాలి

మండల వ్యవసాయ అధికారిణి కె నీరజ



(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, మార్చి 4)
ఎండూరివారిపాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి పత్తి పంటను సందర్శించి పత్తి సాగులో తగు సూచనలు చేశారు. ప్రతి రైతు రబీ సీజన్‌లో వేసిన పంటని పంట నమోదు చేయించుకోవాలని తెలియచేశారు. భూధర్ కూడా ప్రతి రైతు చేయించుకోవాలని, యంత్రపరికరాలు కూడా త్వరలో ఇస్తామని, అందరు సద్వినియోగం చేసుకోవాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.నీరజ, గ్రామ వ్యవసాయ సహాయకుడు, పి.లాలు నాయక్, రైతులు పాల్గొన్నారు.

# దామచర్ల సత్య జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలి



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 4)
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య జన్మదిన సందర్భంగా మండలంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉదయం 9 గంటలకు కేక్ కటింగ్ కార్యక్రమం జరుగుతుందన్నారు. అనంతరం ఒంగోలులోని దామచర్ల వారి కంపెనీ వద్ద జరిగే జన్మదిన వేడుకలకు ర్యాలీగా బయలుదేరి వెళ్ళడం జరుగుతుంది. కావున మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, దామచర్ల అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రభుత్వమే కందులను మద్దతు ధరకు కొనుగోలు చేస్తుంది

ఏఓ వెంకటేష్






(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, మార్చి 4)
మండలంలోని గుల్లసముద్రం రైతు సేవా కేంద్రం వద్ద పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ ఖరీఫ్ 2024లో కంది పంట నమోదు చేయించుకున్న రైతులందరి కందులను ప్రభుత్వమే క్వింటాల్‌కి మద్దతు ధర రూ.7550 కొనుగోలు చేస్తుందని రైతులకు తెలియజేశారు. ప్రభుత్వం కందులను కొనుగోలు చేయాలంటే అమ్మదలచిన రైతులు ముందుగా రైతు సేవా కేంద్రాల వద్దనున్న గ్రామ వ్యవసాయ సహాయకులచే సీఎం యాప్ నందు కందుల కొనుగోలుకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా రైతులందరూ 11 అంకెల రైతు విశిష్ట సంఖ్యను కలిగి ఉండాలని తెలియజేశారు. రబీ కాలంలో పంట నమోదు చేయించుకున్న ఈకెవైసికి వేలిముద్రలు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రఘు, వెటర్నరీ అసిస్టెంట్ వర్షిత గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పని కావాలంటే.. అమ్మగారి చెయ్యి తడపాల్సిందే !





కూటమి ప్రభుత్వం కొలువయ్యాక తహసీల్దార్ కార్యాలయం అవినీతికి కేరాఫ్‌గా మారింది. కొందరు రెవెన్యూ అధికారులు పైసా కొట్టందే... పని చేయని పరిస్థితి నెలకొందని ప్రజలు ఆరోపిస్తున్నారు. కుల, ఆదాయ, ఫ్యామిలీ మెంబర్, ఇతరత్రా సర్టిఫికెట్ కావాలంటే కొంతమంది అధికారులు వేల రూపాయలు ముక్కుపిండి వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. ఇకపోతే కొందరు భూమి కొలతలు సర్వే చేయాలంటే ముడుపులు చెల్లిస్తే తప్ప భూమివైపు కన్నెత్తి చూడడం లేదని తెలుస్తోంది. ప్రస్తుతం కార్యాలయంలో జరుగుతున్న పలు కార్యకలాపాల పై ఉద్యోగుల్లోనే తీవ్ర చర్చ జరుగుతోంది. కార్యాలయంలో తరచూ బాధితులు నిరసన వ్యక్తం చేయటం, కార్యాలయంలో పనులు కావటం లేదంటూ వ్యాఖ్యలు చేయటం జరుగుతోంది. తాజాగా సోమవారం సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట గ్రామానికి చెందిన తుళ్లూరు బోసు బాబు స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశాడు. వివరాల్లోకి వెళితే పేర్నమిట్ట హరిజనవాడకు చెందిన తుళ్లూరి ప్రభుదాసుకు 40 సంవత్సరాల క్రితం ప్రభుత్వం ఐదు సెంట్లు నివాస స్థలాన్ని కేటాయించింది. ఆ స్థలం నందు కొన్నేళ్లుగా నివాసం ఉంటున్నామని అర్జీదారురాలైన తుళ్లూరు సుభాషిని భర్త తుళ్లూరి బోసు బాబు ఆ స్థలానికి పొజిషన్ సర్టిఫికెట్ కొరకు 30/01/2025న స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. తదుపరి రెండు వారాల తర్వాత నుంచి పొజిషన్ సర్టిఫికెట్ కోసం కార్యాలయం చుట్టూ ప్రదక్షిణ చేయడంతో పనికి వెళ్లలేక ఇల్లు గడవట్లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై సోమవారం ఒంగోలు ఆర్డిఓ దగ్గరకు వెళ్లి విషయం ఉన్నతాధికారులకు తెలిపారు. సదరు నివాస స్థలానికి పొజిషన్ సర్టిఫికెట్ ఇప్పించవలసిందిగా మొరపెట్టుకున్నాడు. ఈ విషయమై మంగళవారం ఉదయం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వెళ్ళవలసిందిగా అక్కడ అధికారులు తెలిపారన్నారు. వారి ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం 11 గంటలకు స్థానిక తహసిల్దార్ కార్యాలయం వెళ్ళి తహసిల్దార్ ఆదిలక్ష్మిని కలిసిన అర్జీదారుడు పొజిషన్ సర్టిఫికెట్ మంజూరు చేయవలసిందిగా కోరారు. తహసిల్దార్ ఆదిలక్ష్మి అర్జీదారునితో మీరు కలెక్టర్ ఆఫీస్ కో, ఆర్డిఓ కో వెళ్ళి ఫిర్యాదు చేసినంత మాత్రాన నేను భయపడతానా, ఆర్టీఏ పెట్టినంతమాత్రాన నేను భయ పడతాన, నీ పని నేను చేయాలా అంటూ హూంకరించారు. మాకు కుదిరిన సమయంలో చేస్తామని, అప్పుడే రావాలి మీరు వెళ్లండి ఇక్కడ నుంచి అనడంతో మనస్థాపానికి గురైన అర్జిదారుడు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశాడు. విషయం తెలుసుకున్న సబ్ ఇన్స్‌పెక్టర్ వి అజయ్ బాబు సంఘటన స్థలానికి చేరుకొని అర్జీదారునితో మాట్లాడి నిరసన విరమింపచేశారు.

**కొందరు ఉద్యోగులకే ప్రాధాన్యతను ఇస్తూ...**

కార్యాలయంలో కొందరు ఉద్యోగులకు మాత్రమే ప్రాధాన్యతను ఇస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. తహసీల్దార్ కార్యాలయంలో సానుకూలంగా ఉన్న అధికారులు ధృవీకరించిన ధ్రువ పత్రాలకు ఆమోదం తెలపటం, సానుకూలంగా లేని అధికారులు ఇచ్చిన ధ్రువపత్రాలను తిరస్కరించటం జరుగుతోందనే ఆరోపణలు ఉన్నాయి. కావాలనే కొర్రీలు పెడుతూ కుల ధ్రువీకరణ పత్రాలను పెండింగ్‌లో ఉంచుతున్నారు. ఫలితంగా విద్యార్థులు, ఇతర అవసరాల కోసం దరఖాస్తు చేసిన వారు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇక వీఆర్వోల విషయంలో కూడా కొందరికే ప్రాధాన్యతను ఇస్తూ పనులు అప్పగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. తమకు కూడా తహసీల్దార్ కార్యాలయంలో సముచిత గౌరవం దక్కటం లేదని ప్రజా ప్రతినిధులు పలువురు చెబుతున్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పక్క గ్రామానికి చెందిన వీఆర్ఏ ఒకరు అన్ని తానై వ్యవహరిస్తూ సదరు ఉన్నతాధికారి అండ చూసుకుని ఏ నుంచి జెడ్ వరకు అన్ని పనులు చేయిస్తామని హామీలు కురిపిస్తూ మధ్యవర్తిగా చలామణి అవుతున్నారు.

**సామాన్యులకు సవాలక్ష కొర్రీలు :** రెవెన్యూపరమైన సమస్యపై కార్యాలయానికి వెళ్లే సామాన్యులకు సవాలక్ష కొర్రీలతో అధికారులు తిప్పలు పెడుతున్నారు. అదే రూ. లక్షల్లో ముడుపులు వస్తాయంటే నిబంధనలు సైతం వారు తుంగలో తొక్కి తామే స్వయంగా ఫీల్డుకు వెళ్లి అప్పనంగా వారికి కట్టబెట్టేందుకు సైతం వెనుకాడడంలేదు. చేతివాటానికి అలవాటు పడ్డ సదరు అధికారులు రూ. లక్షల్లో ముట్ట జెప్పే వారికీ మాత్రమే అత్యుత్సాహం చూపుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తున్నాయి.

**అటకెక్కిన రీ సర్వే :** మండలంలో రీసర్వే అట్టకెక్కింది. రీసర్వేను పర్యవేక్షించి గాడిలో పెట్టాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడడడం లేదన్న ఆరోణలు గుప్పుమంటున్నాయి. తప్పుల తడకకు రీసర్వే నిలువుటద్దంగా నిలుస్తోందన్న బహిరంగ ఆరోపణలు ఉన్నాయి.

**విఆర్ఓ ఏమన్నాడంటే....** విఆర్ఓ కే జాలయ్య తెలిపిన వివరాల మేరకు జనవరి 30వ తేదీ అర్జీదారురాలైన తుళ్లూరి సుభాషిణి దరఖాస్తు చేశారన్నారు. ఫిబ్రవరి 5వ తేదీన ఫీల్డ్ వెరిఫికేషన్ నిమిత్తం వెళ్లిన సందర్భంలో అర్జీదారుల వద్ద గల డాక్యుమెంట్లను పరిశీలించామన్నారు. సదరు స్థలాన్ని పరిశీలించగా గృహ నిర్మాణం జరిగిందని అర్జీదారులు తెలిపారన్నారు. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని విఆర్ఓ జాలయ్య తెలిపారు. నిబంధనల ప్రకారం నిర్మాణం జరిగి ఉన్న స్థలానికి పొజిషన్ సర్టిఫికేట్ ఇవ్వబడదు అని ఆయన తెలిపారు.



# 8న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మార్కాపురం పర్యటన



# దామచర్ల సత్య జన్మదిన వేడుకల ఫ్లెక్సీలు తొలగింపు

అయితే మున్సిపల్ అధికారులు మాత్రం ఒంగోలు నగరంలో డివైడర్ల ఆధునికీకరణ, మొక్కలు నాటడం వంటి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో ఎటువంటి ఫ్లెక్సీలకు అనుమతి లేదని, ఎవరు ఏర్పాటు చేసిన తొలగిస్తామని పేర్కొన్నారు.







# పౌష్టికాహారం పేదలకు వరం

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 4)
అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం పేద మహిళలందరికీ వరమని సిడిపిఓ సరోజిని అన్నారు. మంగళవారం మహిళా దినోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా స్థానిక ఇందిరా కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లోని పౌష్టికాహారాన్ని పొందడంతో పాటు ఆరోగ్య విషయాల పై అవగాహన పెంచుకోవాలని మహిళలకు సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలను అన్ని రంగాల్లో ముందుంచేందుకు పథకాలను అమలు చేస్తుందన్నారు. బాలింతలు, గర్భిణులు అంగన్‌వాడీ కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకుని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మార్చి 8వ తేదీ వరకు జరిగే కార్యక్రమాల్లో మహిళలు పాల్గొనాలని తెలిపారు. ఈ సందర్భంగా గర్భిణి స్త్రీలకు శీమంతాలు నిర్వహించారు. చిన్నారులకు ప్రోత్సాహకాలు అందించారు. కార్యక్రమాన్ని సూపర్ వైజర్ కె సుమతి పర్యవేక్షించగా కార్యక్రమంలో కార్యకర్తలు ఎస్ సుజాత, రవి, సత్యవతి, మల్లేశ్వరి, అంకమ్మ, సుశీల, తదితరులు పాల్గొన్నారు.





# కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచలేదు... పెంచబోదు



## రెండేళ్లలో సుమారు రూ.15 వేల కోట్ల విద్యుత్ భారం మోపిన వైసీపీ
## ఐదేళ్లలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు
## విద్యుత్ సంస్థల నిధుల్ని బేవరేజెస్ కార్పొరేషన్ కు మళ్లించారు
## విద్యుత్ ఛార్జీల పెంపుపై మాట్లాడే అర్హత వైసీపీ నాయకులకు లేదు
## విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, మార్చి 4)**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విద్యుత్ ఛార్జీలను ఇప్పటి వరకు పెంచలేదు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా పెంపు ఉండబోదని శాసన మండలి సాక్షిగా ప్రకటించారు. శాసన మండలిలో మంగళవారం జరిగిన ప్రశ్నోత్తరాల సందర్భంగా గౌరవ సభ్యులు శివరామిరెడ్డి, అరుణ్ కుమార్, రవిబాబు అడిగిన ప్రశ్నలకు మంత్రి గొట్టిపాటి తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో విద్యుత్ రంగాన్ని సర్వ నాశనం చేసిన తీరును సభకు వివరించారు. తద్వారా వైసీపీ నేతలు చేస్తున్న సత్యదూరమైన ఆరోపణలను తిప్పి కొట్టారు. విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసిన వైసీపీ నాయకులకు కనీసం మాట్లాడే అర్హత కూడా లేదని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం చివరి రెండేళ్ల పాలనలో ప్రజలపై రూ.15,000 కోట్ల విద్యుత్ భారం మోపిందని వెల్లడించారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి సుమారు రూ.8,113 కోట్లకుపైగా విద్యుత్ ఛార్జీలను పెంచి ఈఆర్సీకి పంపిందన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి కూడా మరో రూ.11,000 కోట్లు పెంపుపై ఈఆర్సీకి ప్రతిపాదనలు పంపిన విషయాన్ని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. విద్యుత్ ఛార్జీల పెంపు ప్రక్రియ మూడు నెలల్లో పూర్తి కావాల్సి ఉండగా, దానిని దాదాపు 20 నెలల కాలానికి సాగదీసిందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ ప్రతిపాదనలతో పెరిగిన రూ.15,000 కోట్ల విద్యుత్ భారాన్ని కూటమి ప్రభుత్వంపై మోపేలా ప్రజలను మభ్య పెడుతున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఛార్జీలు పెంచిన వాళ్లే రోడ్లెక్కి ధర్నాలు చేయడం, ప్రశ్నలు వేయడం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు.తెలుగు దేశం ప్రభుత్వంలో మిగులు విద్యుత్ రాష్ట్రంగా రాష్ట్ర విభజన జరిగిన తరువాత ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి పరంగా అనేక అవాంతరాలు ఎదుర్కొందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. 2014 లో అధికారం చేపట్టిన తెలుగుదేశం పార్టీ విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టిందని మంత్రి పేర్కొన్నారు. 2014 - 2019 మధ్య కాలంలో ఏడు వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగిందని వివరించారు. 2019 ఎన్నికల సమయానికి ఆంధ్రప్రదేశ్ మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలిచిందన్నారు. టీడీపీ హయాంలో విద్యుత్ రంగ అభివృద్ధికి ఎంతో కృషి చేసినట్లు మంత్రి తెలిపారు.

అనంతరం అధికారం చేపట్టిన వైసీపీ విద్యుత్ రంగాన్ని భ్రష్టు పట్టించిందని ఆరోపించారు. కృష్ణపట్నం రెండో ఫేజ్, ఇబ్రహీపట్నం వీటీపీఎస్ ఐదో ఫేజ్ ప్లాంట్లను షట్ డౌన్ చేయించి ఉత్పత్తిని నిలిపి వేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా 900 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉన్న పోలవరం ప్రాజెక్ట్ 2019 సమయానికి 70 శాతం పూర్తయినా... వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో మిగిలిన 30 శాతం పూర్తి చేయలేదని చెప్పారు. అంతే కాకుండా కొత్త పవర్ ప్లాంట్ల నిర్మాణాలు లేకుండా చేశారని ఆరోపించారు. పునరుత్పాదక విద్యుత్ రంగానికి సంబంధించి గత ప్రభుత్వం సోలార్, విండ్ ఉత్పత్తిని కూడా ఆపేశారన్నారు. షార్ట్ టైం పవర్ పర్చేజ్‌ల పేరుతో సుమారు రూ.10,000 కోట్లతో విద్యుత్ కొనుగోళ్ల చేసి ఆ భారం ప్రజలపై వేశారని మంత్రి వెల్లడించారు. విద్యుత్ సంస్థల నిధుల్ని కూడా బేవరేజెస్ కార్పొరేషన్ కు మళ్లించిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కిందని ఎద్దేవా చేశారు.

### జగన్ లేఖతో రాష్ట్రానికి అపార నష్టం..

అడ్డగోలు విద్యుత్ కొనుగోళ్లతో రాష్ట్ర ఖజానాపై భారం మోపడమే కాకుండా పీఎం కుసుమ్ పథకాన్నిఆంధ్రప్రదేశ్ కు వద్దంటూ వైసీపీ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయడం జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలనకు అద్దం పడుతుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. పీపీఏ లను రద్దు చేయడమే కాకుండా ఐదేళ్లలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచారని తెలిపారు. పెట్టుబడిదారులను రాష్ట్రం నుంచి తరిమేశారని వాపోయారు. అంతే కాకుండా విదేశీ ప్రతినిధులతో తిట్లు కూడా తిన్నారని మంత్రి గొట్టిపాటి ఎద్దేవా చేశారు. ఇవేమీ బయటపడకుండా సత్యదూరమైన మాటలతో కూటమి ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. 2014 -19 వరకు టీడీపీ ప్రభుత్వ హయాంలో గానీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గానీ ఒక్క రూపాయి విద్యుత్ ఛార్జీలను పెంచలేదని, ఇకపైనా పెంచబోమని మంత్రి గొట్టిపాటి మరోసారి స్పష్టం చేశారు. విద్యుత్ రంగంలో పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు జెన్కో ద్వారా నాణ్యమైన విద్యుత్ ను రికార్డు స్థాయిలో ఉత్పత్తి చేస్తున్నామని పేర్కొన్నారు.

### కేంద్ర సహకారంతో రైతులకు పగటి పూటే 9 గంటల విద్యుత్....

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 65 శాతం విద్యుత్ కొనుగోళ్లను తగ్గించామని మంత్రి గొట్టిపాటి సభాముఖంగా వెల్లడించారు. జెన్కోను సమర్థవంతంగా వినియోగించుకుంటున్నామని తెలిపారు. ఉత్పత్తి అయిన విద్యుత్ నిరుపయోగం కాకుండా కేంద్ర ప్రభుత్వ సహాయ, సహకారాలతో బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థను తీసుకొస్తున్నామని మంత్రి వెల్లడించారు. దీనికి సంబంధించి టెండర్ల ప్రక్రియ జరుగుతుందన్నారు. అదే విధంగా పీఎం కుసుమ్ పథకం కావాలంటూ ప్రధానికి లేఖ రాశామని తెలిపారు. కుసుమ్ పథకం ద్వారా ఇప్పటికే లక్ష కనెక్షన్లు తీసుకున్నామని... మరో రెండు లక్షల కనెక్షన్లకూ అనుమతులు మంజూరయ్యాయని వివరించారు. పీఎం కుసుమ్ సహకారంతో రైతులకు పగటి సమయంలోనే 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్‌ను అందించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు.

# స్టూడియో, ఫోటోగ్రాఫర్లకు పోస్టల్ ఇన్సూరెన్స్





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 4)**

ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రాఫర్ల అసోసియేషన్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇడపలపాటి హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్ల సహాయనిధి ఏర్పాటు చేసి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక ఒంగోలు మంగమూరు రోడ్డులో గల నిక్కీ ఫోటో స్టూడియో నందు ఫోటోగ్రాఫర్లకు పోస్టల్ ఇన్సూరెన్స్ చేయించారు. ఇడపలపాటి హేమంత్ కుమార్ మాట్లాడుతూ మార్చి 4వ తేదీ జాతీయ భద్రతా దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రాఫర్ల జీవితాలకు కూడా భద్రతను కల్పించేందుకు ఫోటోగ్రాఫర్ల సహాయ నిధిని ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఫోటోగ్రాఫర్ల సహాయ నిధి సభ్యులందరికీ పోస్టల్ ఇన్సూరెన్స్ చేపిస్తున్నామని పేద మరియు మధ్యతరగతి ప్రజలకు పోస్టల్ ఇన్సూరెన్స్ ఎంతగానో ఉపయోగపడు తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు హెడ్ పోస్ట్ ఆఫీస్‌కు సంబంధించిన పోస్టల్ ఏజెంట్లు, ఒంగోలు ఫోటోగ్రఫీ నాయకులు ఖగ్గా దేవ, మెట్టా రవి, సీనియర్ ఫోటోగ్రాఫర్స్ అఖిల్ స్టూడియో బుజ్జి, కత్తి ప్రసాద్, వెంకట్రావు,చిట్టి, మురళి, ఆనంద్, రాజేష్, ఫోటోగ్రాఫర్ల సహాయనిధి సభ్యులు, ఒంగోలు పరిసర ప్రాంతాల్లోని ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# సమతులాహారం సమస్యలకు పరిష్కారం సీడీపీవో నీలోఫర్

**(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 4)**







ఆరోగ్యమే మహాభాగ్యమని,సమతుల ఆహారం శరీరానికి సరైన మోతాదులో పోషకాలు అందేలా చేస్తుందని, సంపూర్ణ ఆరోగ్యంతో అన్ని సమస్యలను పరిష్కరించుకోవచ్చని సీడీపీవో నీలోఫర్ అన్నారు. మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా కంభం మండలంలోని రావిపాడు గ్రామంలో మంగళవారం పోషకాహార ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పోషక విలువలు కలిగిన సమతుల ఆహారం, చిరుధాన్యాల విశిష్టతను తెలుపుతూ, పోషకాహార పదార్థాల నమూనాలను ప్రదర్శించి అరోగ్య స్ఫూర్తికి, మహిళల స్వయం శక్తికి బాటలు వేశారు. ఆరోగ్యవంతమైన మహిళలు అందరికీ ఆదర్శంగా ఉంటారని,ఆహారంలో మాక్రోన్యూట్రియెంట్స్, కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు, ఫ్యాట్స్ సరైన శాతంలో ఉండేలా చూసుకోవాలంటూ మై ప్లేట్ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం బాల్య వివాహాల నిర్మూలన, బాలికా సంరక్షణ, బాలికా విద్యపై గ్రామస్తులకు అవగాహన కలిగించారు. బాల్య వివాహ రహిత సమాజం కోసం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగ చెంచులక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు

# వికసిత్ భరత్‌కు భద్రత, శ్రేయస్సే కీలకం



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 4)**

వికసిత్ భరత్‌కు భద్రత, శ్రేయస్సు కీలకం అని న్యాయవాది కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. జాతీయ భద్రత దినోత్సవం సందర్బంగా మంగళవారం కనిగిరి పట్టణం లోని పామూరు బస్టాండ్ నందు గుడ్ హెల్ప్ ఫౌండేషన్,కె ఎస్ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ,జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ ఆధ్వర్యంలో భద్రత నిబంధనల గురించి అవగాహన కలిగించారు. ఈ సందర్బంగా చైర్మన్ మాట్లాడుతూ జాతీయ భద్రత,ప్రజా ఆరోగ్యం,పర్యావరణ రక్షణే ధ్యేయంగా భారత కార్మిక మంత్రిత్వ శాఖ1966 మార్చి 4న నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఇండియన్ ఏర్పాటు చేసిందని దీని ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వం 1972 నుంచి ఏటా జాతీయ భద్రత దినోత్సవంను జరుపుకుంటున్నారని తెలిపారు.సమాజంలోని అన్ని రంగాల్లో భద్రతపై అవగాహన కలిగించటమే ప్రధాన లక్ష్యమని అన్నారు. భద్రతా చర్యలలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పర్యావరణం, కార్యాలయ భద్రత, ఆరోగ్య నియమాలు, ట్రాఫిక్ నియమాలు, సైబర్ భద్రతతో పాటు పలు భద్రత విషయంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మహిళా హెల్ప్ లైన్ 181,సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930, పోలీస్ 100, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, ఒన్ నేషన్ ఒన్ నెంబర్ 112 హెల్ప్ లైన్ నెంబర్ల గురించి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు, ఐసిడిఎస్ బ్లాక్ కోఆర్డినేటర్ శ్యామ్యూల్ గెర్షోమ్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, హెల్త్ డిపార్టమ్మెంట్ దాసరి ఓంకార్, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే లైన్ బాధితులకు పరిహారం వెంటనే చెల్లించాలి

## ప్రజా సంఘాల నేతలు



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 4)**

నడకుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ నిర్మాణంలో భాగంగా కనిగిరి మండలం పేరంగుడిపల్లి రైల్వే లైన్ బాధితులకు పరిహారం చెల్లించకుండా, బాధితులను ఒత్తిళ్లకు భయభ్రాంతులకు గురిచేయడాన్ని అంగీకరించమని ప్రజా సంఘాలు నేడు ఎమ్మార్వోకు స్పష్టం చేసాయి. గత 14 ఏళ్లుగా నిర్వాసితులు అధికారుల చుట్టూ నష్టపరిహారం కోసం తిరుగుతున్నా పట్టించుకోని రెవెన్యూ అధికారులు,బాధితులను మభ్యపెడుతూ వచ్చారని చివరకు మార్చి రెండవ తేదీన రెవెన్యూ సిబ్బంది స్థానిక పోలీసులను, ప్రొక్లైన్ ను వెంటపెట్టుకొని వచ్చి ఇండ్లు ఖాళీ చేసి వెళ్ళిపోతారా లేదా కూల్చమంటారా అని బెదిరించడాన్ని ప్రజా సంఘాలు తీవ్ర స్వరంతో ఎమ్మార్వో ను ప్రశ్నించాయి. దీనిపై ఎం ఆర్ ఓ మాట్లాడుతూ బాధితులకు పరిహారం ఇప్పిస్తామని మేము హామీ ఇస్తున్నాం కనుక రైల్వే లైన్ నిర్మాణానికి ఆటంకం కలిగించకుండా ఖాళీ చేసి వెళ్లిపోవాలని కోరారు. దీనికి స్పందించిన ప్రజాసంఘాల నాయకులు నష్టపరిహారానికి సంబంధించిన స్పష్టమైన హామీని మీరు రాతపూర్వకంగా ఇవ్వకుండా మీ మాటను నమ్మలేమని, ఇలా నమ్మే ఇప్పటివరకు బాధితులు మోసపోయారని అన్నారు. బాధితుల్లో ఒకరైన అంబటి సుజాత మాట్లాడుతూ రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన పునాది గుంతలో పడి తమ బిడ్డలు ఇండ్ల దినేష్, ఇండ్ల లోకేష్ చనిపోయారని, ఇప్పుడు బాధితులకు నెత్తిన నీడ లేకుండా యిండ్లను కూల్చి అనాధలను చేస్తారా. ఇదేమి పద్ధతి ?మీకు కుటుంబాలు లేవా ?బాధితులుగా ఉన్నఫలంగా మేము ఎక్కడికి వెళ్ళగలం అని అన్నారు. వ్యక్తులనుండి మేము డబ్బు ఆశించడం లేదని, ప్రభుత్వం నుండి గౌరవ ప్రదంగా నష్టపరిహారం అందే వరకు ఇండ్లు ఖాళీ చేసి వెళ్లిపోయేది లేదని తీవ్ర స్వరంతో బాధితులు అందరూ మూకుమ్మడిగా ఎమ్మార్వోకు స్పష్టం చేశారు. దీనితో ఎంఆర్ఓ తొలిదశలోనే నష్టపరిహారానికి సంబంధించిన రిపోర్ట్ పంపడంలో పొరపాట్లు జరిగాయని, ఆ పొరపాట్లను సవరించడానికి మేము ప్రయత్నం చేస్తున్నామని, అందుకు కొంత సమయం పడుతుందని, ఎమ్మెల్యే కూడా ఇందులో తన వంతు కృషి చేస్తున్నారని, మా మాట మీద మీరు విశ్వాసం ఉంచి యిండ్లు ఖాళీ చేయాలని మరల అదే పాత వాదనని వినిపించారు. దీంతో ప్రజాసంఘాల నాయకులు ప్రభుత్వం నుండి పరిహార వచ్చేంతవరకు నిర్వాసితుల జోలికి వెళ్ళద్దని, ఎట్టి పరిస్థితిలో ఇళ్లు ఖాళీ చేయబోరని, బలవంతంగా ఖాళీ చేయించడానికి ప్రయత్నిస్తే, ఏదైనా జరగరానిది జరిగితే, ఖచ్చితంగా అధికారులుగా మీరు బాధ్యులు అవుతా రని ప్రజాసంఘాల నాయకులు హెచ్చరించారు. దీంతో సమస్య తీవ్రతను తక్షణమే ఆర్డీవో ద్వారా జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామని పరిహారం కచ్చితంగా అందే చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పివి శేషయ్య సిఐటియు, జిపి రామారావు వ్యవసాయ కార్మిక సంఘం, పి మోహన్ దళిత హక్కుల పోరాట సమితి, సిహెచ్ పవన్ కళ్యాణ్ ఏఐఎస్ఎఫ్, టి తిరుపతిరావు బీసీ సంఘాల ఐక్యవేదిక, ఇండ్ల మాలకొండ రాయుడు, అంబటి వెంకటేశ్వర్లు, అంబటి నాగరాజు, యిండ్లా వెంకటేశ్వర్లు, బాధితులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కేరళ లాటరీలు రాస్తున్న వారు అరెస్ట్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 4)**

ఒంగోలులోని లాయర్ పేట వద్ద కేరళ లాటరీలు రాస్తున్న వలెటి శివరాం ప్రసాద్ అను అతనిని ఎస్. బి. ఇన్ఫర్మేషన్ మీద ఒంగోలు వన్ టౌన్ సిఐ నాగరాజు ఆధ్వర్యంలో దాడి చేసి రూ.5,100లు స్వాధీనం చేసుకొని స్టేషన్‌కు తీసుకొని వచ్చారు. అలాగే కేశవస్వామి పేట వద్ద కేరళ లాటరీలు రాస్తున్న ముగ్గురిని ఎస్. బి. ఇన్ఫర్మేషన్ మీద ఒంగోలు వన్ టౌన్ సిఐ ఆధ్వర్యంలో దాడి చేసి రూ.9,580లు స్వాధీనం చేసుకొని స్టేషన్‌కు తీసుకొని వచ్చినట్టు సిఐ తెలిపారు. సిఐతో వన్ టౌన్ ఎస్‌బీ హెడ్ కానిస్టేబుల్ ఆసిఫ్ ఖాన్, ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

# అసెంబ్లీలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రను కలిసిన వార్డ్ మెంబర్ పిడుగు



**(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 4)**

పామూరు పట్టణ టిడిపి నాయకులు వార్డు మెంబర్ పిడుగు శ్రీనివాసులు, మిత్ర బృందం కలిసి అమరావతిలోని అసెంబ్లీలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పామూరు పట్టణంలో బిఎంసి వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగిందని వారు ఆయనకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాయునేని రాఘవ, ఫత్తు మస్తాన్ , అస్లీమ్, నుచుపోద, టిడిపి నాయకులు ఖజా రంతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ పాలనతో రాష్ట్రానికి మంచి రోజులు



## జగనన్న కాలనీలు కాదు..అవి జగనన్న పేక మేడలు
## ఇరిగేషన్ వ్యవస్థను రివైవల్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది
## వ్యవసాయ అనుబంధ రంగాలకు బడ్జెట్లో ప్రత్యేక ప్రాధాన్యమివ్వడం శుభపరిణామం
## అద్భుతమైన రాజధానిగా రూపుదిద్దుకుంటున్న అమరావతి
## పోలవరం ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమ రైతులకు పండగే

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 4)**

అసెంబ్లీలో బడ్జెట్ పై చర్చ సందర్భంగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బడ్జెట్ అంటే ఒక ఫైనాన్షియల్ డిసిప్లెన్..ఆదాయం, ఖర్చులను అంచనా వేసుకుని ప్రభుత్వం నడపడం సామాన్యులకు అర్థమయ్యేలా బడ్జెట్‌ను ప్రవేశ పెట్టడం ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు సాధ్యమైందని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. గత ఐదేళ్లలో బడ్జెట్ కేటాయింపులకు, ఖర్చులకు సంబంధం లేకుండా పోయింది.ఐదు కోట్ల మంది ప్రజలు ఎన్నుకున్న సభ్యులు అసెంబ్లీ సాక్షిగా ఆమోదించే బడ్జెట్ ను గౌరవించడం మొదటి నుంచి సంప్రదాయంగా వస్తోందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయం, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ వంటి కీలక శాఖలకు మూతవేయడం చూశామన్నారు. ప్రస్తుత మన కూటమి ప్రభుత్వంలో రైతుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపడం శుభపరిణామమన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు బడ్జెట్ లో రూ.48341 కోట్లు కేటాయించడం సంతోషదాయకమన్నారు. సేద్యానికి 9 గంటల విద్యుత్ సరఫరా చేసేందుకు రూ.12773 కోట్లు కేటాయించడం, వ్యవసాయ అనుబంధ రంగాల్లో15 శాతం వార్షిక వృద్ధికి కార్యాచరణ రూపొందించడం గొప్పవిషయమన్నారు. 65 శాతం జనాభా వ్యవసాయ రంగంపై ఆధారపడి వున్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ కింద కేంద్ర ప్రభుత్వం ఏడాదికి రూ.6 వేలు ఇస్తే, అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.14 వేలు కలిపి రైతులకు రూ.20 వేలు ఇవ్వబోతున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయిస్తే ఆర్నెళ్లకు పైగా డబ్బులు రాక రైతులు నలిగిపోవడం చూశామన్నారు. రైతులకు అండగా నిలిచి అనేక సార్లు నిరసన తెలిపాం. అయినా అప్పటి ప్రభుత్వం నుంచి స్పందన కరువైందన్నారు. మా నెల్లూరు ప్రాంతంలో వడ్ల కొలత ప్రామాణికంగా పుట్టిని పరిగణిస్తాం..ఒక పుట్టి అంటే 850 కిలోల ధాన్యం కానీ వైసీపీ పాలనలో రెండేళ్ల పాటు పుట్టికి అర్థం మార్చేశారు. నెమ్ము, తరుగు పేరుతో పుట్టికి 100 నుంచి 200 కిలల వరకు ధాన్యాన్ని రైతుల వద్ద అదనంగా తీసుకున్నారన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో నగదు జమ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు సోమిరెడ్డి. గుంతలమయంగా మారిన రోడ్ల కారణంగా అనేక ప్రమాదాలు జరిగి అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక రోడ్లు కొత్త రూపు సంతరించుకుంటున్నాయని చెప్పడానికి చాలా సంతోషంగా ఉందన్నారు. 2014-19 మధ్య కాలంలో రాష్ట్ర విభజనతో వెంటాడుతున్న కష్టాల మధ్య అప్పటి టీడీపీ ప్రభుత్వం ఇరిగేషన్ రంగానికి 63 వేల కోట్లు ఖర్చు పెట్టిందన్నారు. పెరిగిన ఎస్ఎస్ఆర్ ధరల ప్రకారం 2019-24 మధ్య 80 వేల కోట్లకు పైగా ఖర్చుపెట్టాల్సివుంటే కేవలం రూ.22 వేల కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు. ఖర్చుపెట్టిన ఆ నిధుల విషయంలో అనేక అక్రమాలకు పాల్పడి రైతులకు తీరని ద్రోహం చేశారు. కాలువల్లో పూడిక తీయకుండానే తీసినట్టు చూపి బిల్లులు చేసేసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించారు. సంక్షేమ కార్పొరేషన్ల ఉనికే లేకుండా చేశారు. జగనన్న కాలనీల పేరుతో వైసీపీ పాలనలో చేసిన అక్రమాలు, అవినీతికి లెక్కేలేదు...అవి జగనన్న కాలనీలు కాదు..జగనన్న పేకమేడలు. థర్డ్ ఆప్షన్ కింద గిరిజనులు, నిరుపేదలకు సంబంధించిన ఇళ్ల నిర్మాణ బాధ్యతలను కాంట్రాక్టర్లకు అప్పగించారు. వరిగొండలో అత్యంత నాసిరకంగా ఇళ్ల నిర్మాణంగా జరిగిన గిరిజన కాలనీని సందర్శించాను..అక్కడి పరిస్థితులను చూస్తే విస్తుపోవాల్సివచ్చింది. పిల్లర్లు లేకుండా, తగినంత సిమెంట్ కలపకుండా నేను తాకితే కూలిపోయేలా గోడలు నిర్మించారు. నిర్మాణాలు నిర్ణీత కొలతల్లో లేవు జగనన్న కాలనీల ఇళ్లకు ఇసుక సరఫరా పేరుతో జేపీ వెంఛర్స్ కు వేలకోట్లు దోచిపెట్టారు. ఆ వేల కోట్లు ఏ ప్యాలెస్ కు చేరివుంటాయనేది జగమెరిగిన సత్యమన్నారు. జగనన్న కాలనీల పేరుతో అసంపూర్తిగా కట్టిన ఇళ్లు పూర్తి చేస్తే ఉంటాయా..పది కాలాల పాటు ఆ పేద కుటుంబాలు నివాసం ఉండగలవా...వాటి క్వాలిటీని డిసైడ్ చేయాల్సిన బాధ్యత మన ప్రభుత్వంపై ఉందన్నారు. కొందరు వైసీపీ నాయకులు రోజూ వారి పత్రిక, టీవీల్లో స్టేట్మెంట్ల మీద స్టేట్మెంట్లు ఇచ్చేస్తున్నారు..వారు చెప్పినవన్నీ అమలు చేశారంట..

**కూటమి ప్రభుత్వం చేయడం లేదంట**

మన బిడ్డ జగనన్న సంపూర్ణ మద్యపాన నిషేధం విధించాడా? వారంలో సీపీఎస్ రద్దు చేసి పడేశాడా? ఏటా జాబ్ కాలెండర్ విడుదల చేశాడా? ఏటా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి టీచర్ పోస్టులు భర్తీ చేశాడా? పోలవరం ప్రాజెక్టు పూర్తి చేశాడా? మూడు రాజధానులు కట్టేస్తానన్నాడు..కట్టేశాడా? వీటన్నింటి సంగతేమో కానీ 50 మందికిపైగా వైసీపీ బిడ్డలను సలహాదారులను నియమించి కేబినెట్ ర్యాంకులిచ్చి ప్రజల సొమ్ముతో సకల సౌకర్యాలు కల్పించారు. 50 మందికి పైగా సలహాదారులు ఇచ్చిన సలహాలతో గత ఏడాది జరిగిన ఎన్నికల్లో 11 సీట్లు తెచ్చుకున్నారు. ప్రజల సొత్తును విచ్చలవిడిగా ఖర్చుపెట్టి రాష్ట్రాన్ని అప్పులపాల్జేశారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాలకు, కార్యక్రమాలకు అన్నింటికీ ఒకటే పేరు..అదే జగనన్న ఇప్పుడు మన కూటమి ప్రభుత్వం వచ్చాక సర్వేపల్లి రాధాకృష్ణ, డొక్కా సీతమ్మ వంటి మహానుభావుల పేర్లు పెట్టడం సంతోషదాయకమన్నారు. రాష్ట్రంలో ఇరిగేషన్ వ్యవస్థను రివైవల్ చేయాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రస్తుత బడ్జెట్ లో 18 వేల కోట్లు కేటాయించారు..పోలవరం ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమకు పండగే. గోదావరి జలాలు కృష్ణా డెల్టాకు, కృష్ణా జలాలు రాయలసీమకు వస్తే ఆ ప్రాంతమంతా సస్యశామలంగా మారుతుందన్నారు. మొన్నటి దాకా రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ మిగిలిపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చాక అమరావతి పూర్వవైభవం దిశగా సాగుతోంది. మంత్రి నారాయణ ఆ విషయంలో అహర్నిశలు శ్రమిస్తున్నారు. విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు, రియల్ హీరో పవన్ కళ్యాణ్, యువకుడైన నారా లోకేష్ బాబుతో పాటు బీజేపీ సహకారంతో రాష్ట్రానికి మంచి భవిష్యత్ ఉండాలని కోరుకుంటున్నామన్నారు.

# టిఆర్ఆర్‌లో 'భారత ఆర్థిక వ్యవస్థ' పై అవగాహన






**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 4)**

మండల కేంద్రమైన ఉలవపాడు జి.వి.ఎస్.యమ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అర్ధశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం అతిథి ఉపన్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథి ఉపన్యాసకులుగా కందుకూరులోని టి.ఆర్.ఆర్.ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్ధశాస్త్ర అధ్యాపకురాలు కె.లక్ష్మీ 'భారత ఆర్థిక వ్యవస్థ' అనే అంశముపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, పోటీ పరీక్షలలో అర్ధశాస్త్ర ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీయల్. సుధారాణి, వైస్ ప్రిన్సిపాల్ జి. సాయి సురేష్, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ సి. హెచ్. మాణిక్యారావు, అర్ధశాస్త్ర విభాగధిపతి డాక్టర్ మర్రి బాబురావు, అధ్యాపక, అధ్యాపకేతర, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 4)**

మండల పరిధిలోని కరేడు మెయిన్ సెంటర్, అలగాయపాలెం మెయిన్ సెంటర్ నందు మంగళవారం భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ టి. అరుణ ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఎం. నాగలక్ష్మి ఆధ్వర్యంలో అలగాయపాలెం అంగన్వాడి సెంటర్, ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు.. హ్యాపీ ఉమెన్ అండ్ హెల్తీ ఉమెన్ అంశంపై న్యూట్రిషన్, యోగ, చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి కిశోర బాలికలకు, తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయుడు కె. రవి కిరణ్ యాదవ్, జి, కోటేశ్వరరావు, వై. సులోచన, డి. సుభాషిని, సూపర్వైజర్ ఎం. నాగలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు అంజలి, మార్తమ్మ, పద్మ, పోలమ్మ, కుమారి, సుశీల పాల్గొన్నారు.

# రైతులతో మాట్లాడి రైతు వారి కుంటలు ఏర్పాటు చేయాలి



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 4)**

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో డాక్టర్ సుజాత అధ్యక్షతన ఉపాధి హామీ పథకం స్టాఫ్ తో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. సుజాత మాట్లాడుతూ కూలీలకు అవగాహన కల్పించి ఉపాధి హామీ పనులకు హాజరయ్యే విధంగా చూడాలని, రైతులతో మాట్లాడి వారి యొక్క పొలాల నందు రైతు వారి కుంటలు ఏర్పాటు చేయాలని, ఉపాధి హామీ పథకం నందు వందరోజుల దగ్గరగా ఉన్న కుటుంబాలకు మిగిలిన రోజులు కల్పించి వంద రోజులు పూర్తి చేయాలని, అన్ని గ్రామ పంచాయతీ నందు శాంక్షన్ అయిన వ్యక్తిగత ఇంకుడు గుంతలు నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని వీటితోపాటు మార్చి 30లోపు ప్రతి గ్రామపంచాయతీలో 80 నుండి 100 రోజులు మధ్య ఉన్న కూలీలకు అవగాహన కల్పించి వంద రోజులు ఏర్పాటు చేయాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఏపీ ఓ మాచర్ల, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఆలపాటి గెలుపు ప్రజా విజయం

## యాగంటి మల్లికార్జున్‌రావు



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మార్చి 4)**

ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు ప్రజా విజయం అని మాచర్ల మార్కెట్ యాడ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై ప్రజలకున్న నమ్మకం, విశ్వాసానికి నిదర్శనం బ్యాలెట్ ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులు విజయం సాధించడం, పట్టభద్రులు తమ ప్రభుత్వాన్ని ఆదరించడం శుభపరిణామని, కూటమి ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకం, విశ్వాసం తగ్గలేదని చెప్పడానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే నిదర్శనం. పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి కృష్ణా-గుంటూరు అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం సాధించడం సంతోషంగా ఉంది. 82వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో ఆలపాటికి పట్టభద్రులు పట్టం కట్టడం.ప్రభుత్వం పై వారికున్న అపార నమ్మకాన్ని తెలియచేస్తోంది. పెద్దల సభలో ఆలపాటి ప్రజాసమస్యల పరిష్కారానికి తగిన కృషి చేస్తాడని నిరుద్యోగుల కు ఉద్యోగాలు కల్పించడంలోనూ పట్టుభద్రుల సమస్యల పరిష్కారానికి ఆలపాటి రాజా కట్టుబడి ఉన్నారని నమ్ముతున్నామన్నారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కూటమి బలపరిచిన శ్రీనివాసులు నాయుడు విజయం సాధించారు. ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్ర అభ్యర్థిగా గెలిచిన రాజశేఖర్‌కు అభినందనలు. బ్యాలెట్ ఓటింగ్‌లోనూ కూటమి అభ్యర్థులే విజయం సాధించడం, పట్టభద్రులు తమ ప్రభుత్వాన్ని ఎంతగానో ఆదరించడం శుభపరిణామం..ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు ఆలపాటి రాజా ను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయనతోపాటు వంగవరపు కోటేశ్వరావు, కొండల, ప్రసాద్, బ్రహ్మం, కోటేశ్వరరావు, అంజినేయేలు, మాజీ టౌన్ ప్రెసిడెంట్ వేముల దుర్గరావు, 53,54,55 బూత్ ఇన్చార్జిలు. వీరేశ్వరావు,గొర్రె వీరయ్య, దొడ్డా చందు, మస్తాన్, మల్లెల శివ పాల్గొన్నారు.

# కూటమి పై నమ్మకానికి నిదర్శనం

## ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం
## ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 4)**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వంపై యువత నమ్మకానికి, సంక్షేమం-ప్రగతి పాలన ప్రతిఫలం పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు అని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. జగన్, వైకాపా ఎన్ని కుయుక్తులు పన్నినా నేరుగా బరిలోకి దిగిన రెండు చోట్ల కూడా ఇటు ఉమ్మడి కృష్ణా-గుంటూరు, అటు ఉభయగోదావరి జిల్లాల్లో పట్టభద్రుల తీర్పు చెక్కుచెదరని వారి నమ్మకానికి నిదర్శనంగా పేర్కొన్నారు. వైకాపా, జగన్‌కు ఆత్మసాక్షి లాంటివి ఏమైనా ఉంటే ఇకనైనా తప్పుడు ప్రచారాలు, ప్రభుత్వంపై అసత్యాలు, నిందలతో యువతను రెచ్చగొట్టాలనే దురాలోచనలు మానుకోనవాలని హితవు పలికారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో కూటమి అభ్యర్థుల ప్రభంజనంపై మంగళవారం ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు. ఒకరకంగా విద్యావంతుల్లో ఈ ఏకపక్ష ఫలితాలకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి లోకేష్ యువగళం పాదయాత్రతోనే బాటలు పడ్డాయ ని పేర్కొన్నారు. 3వేల కి.మీ. పైగా సాగిన యువగళం ఆసాంతం లోకేష్ యువత సమస్యలు దగ్గరగా చూడడం, మ్యానిఫెస్టోలో వాటి పరిష్కారానికి హామీలు ఇవ్వడం, అధికారంలో రాగానే అ దిశగా అడుగులు వేయడమే ఇందుకు కారణంగా తెలిపారు. ఉద్యోగాల కోసం, అవకాశాల కోసం అయిదేళ్లపాటు ఎదురు చూసి చూసి విసిగివేసారి పోయిన పట్టభద్రులు 9నెలల సుపరిపాలన, అభివృద్ధి ప్రయత్నాలను చూసి తమ ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చే ఏకైక శక్తిగా ఎన్డీయే ప్రభుత్వాన్ని చూస్తున్నారని ఈ తీర్పుతో మరోసారి స్పష్టమైందన్నారు. రెండు స్థానాల్లో కూడా మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థులు గెలుపు జెండా ఎగరేయడం బట్టి చూస్తే మరొకరి అవకాశం ఇచ్చే ఆలోచన కూడా ఎవరు చేయలేదని స్పష్టంగా అర్థమవుతోందన్నారాయన.

# స్థానిక శిక్షణ కేంద్రంగా పామూరు






**(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 4)**

పామూరు గ్రామపంచాయతీలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంను స్థానిక శిక్షణా కేంద్రముగా అభివృద్ధి చేసే కార్యక్రమాలు ఊపందుకున్నాయి. జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి వారి ఆదేశాల మేరకు గ్రామంలోని ఎస్‌డబ్ల్యూ పీసీ కేంద్రము వద్ద త్వరలో, కనిగిరి డివిజన్లోని మండలముల నుండి హరిత రాయబారులు, ఎంపీడీవోలు, విస్తరణాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ సహాయకులు మొదలైన వారికి, ఇంటింటి నుండి చెత్త సేకరణ ఆవశ్యకత గురించి, రెండవ దశ చెత్త విభజన గురించి, ప్లాస్టిక్ వ్యర్థముల నిర్వహణ గురించి, ఎడబ్ల్యూపీసీలో ఎండ్ టూ ఎండ్ కార్యక్రమ పనితీరుకు సంబంధించిన శిక్షణ ఇవ్వనున్నారు. పామూరు ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రము నందు సదరు కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రం పూర్తిస్థాయి పనితీరుతో నిర్వహించబడుటకు, ఆహ్లాదకర వాతావరణము ఉండే విధంగా తీసుకోవాల్సిన చర్యల గురించి, జిల్లా రిసోర్స్ పర్సన్స్ ఐ రాఘవరావు, పి చక్రధర్‌రావు, జి సురేష్ బాబు వివరించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పూర్తిస్థాయి చర్యలు తీసుకుంటున్నట్లు పంచాయతీ కార్యదర్శి జి అరవింద తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి.వి. అరవింద, జూనియర్ అసిస్టెంట్ జి.రత్న కుమార్, డీఆర్‌పీలు, క్లాప్ మిత్రలు పాల్గొన్నారు.

# రాష్ట్ర విధ్వంసం, దోపిడీ పునాదుల పై లక్షల కోట్లకు జగన్

## అసెంబ్లీలో బడ్జెట్ పై చర్చ సందర్భంగా మాట్లాడిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు




(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 4)

అధికారాన్ని అడ్డం పెట్టుకుని రాష్ట్రాన్ని లూటీ చేసిన సంపదతో జగన్ లక్షల కోట్ల రూపాయలకు పడగలెత్తారని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ధ్వజమెత్తారు. ఎన్నికల అఫిడవిట్ల ప్రకారమే 2004లో కేవలం రూ.2 కోట్ల ఆస్తులున్న వ్యక్తి ఇప్పుడు 50 కంపెనీలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎలా అధిపతి అయ్యారని, ఇంత సంపద ఎలా వచ్చిందని ప్రశ్నించారు. దోచుకోవడం, దాచుకోవడం తప్ప మరో ధ్యాస లేకుండా సంపద సృష్టి ఊసు లేకుండా రాష్ట్రాన్ని దివాళా తీయించిన వ్యక్తి జగన్ అని మండిపడ్డారాయన. రాష్ట్ర అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా మంగళవారం తన ప్రసంగంలో ఈ మేరకు జగన్‌పై నిప్పులు చెరిగారు చీఫ్‌విప్ జీవీ రాష్ట్రాన్ని రూ. 10 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారని, కాంట్రాక్టర్లకు రూ. లక్షా 40వేల కోట్లు పెండింగ్ పెట్టారని, ఆ డబ్బంతా ఏం చేశారని ప్రశ్నించారు. కాంట్రాక్టర్ల మొదలు కోడిగుడ్లు, చిక్కీల వరకు వేలు, వందల కోట్లు పెండింగ్ పెట్టారని వాపోయారు. సంక్షేమానికి 2.7 లక్షల కోర్చు పెట్టామన్నారు సరే... తెచ్చిన అప్పుల్లో మిగిలిన డబ్బులు ఏమయ్యాయో చెప్పాలన్నారు. జగన్ చేసిన అప్పుల ఫలితంగా అసలు వడ్డీకి కలిపి ఏడాదికి రూ. 60 వేల కోట్లు కట్టాల్సి వస్తోందని, ఎక్కడ రాష్ట్రానికి అప్పులు పుట్టని పరిస్థితులు తెచ్చారన్నారు. అలాంటి విధ్వంసం నుంచి వికాసం వైపు అడుగులు వేసేలా బడ్జెట్ పెట్టడం అభినందనీయమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చేయూతనిచ్చేలా, రైతేరాజు అన్న మాటను నిజం చేసేలా కేటాయింపులు చేశారన్నారు. 5ఏళ్ల వైకాపా పాలనలో ప్రాజెక్టులన్నీ అటకెక్కాయని, కూటమి వచ్చాకే మళ్లీ అభివృద్ధిని పట్టాలెక్కిస్తున్నామన్నారు. అయిదేళ్లు అమరావతిలో తట్ట మట్టి వేయని జగన్ పోలవరాన్ని కూడా అలానే బలిపెట్టాలని చూశారన్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు చొరవతో మళ్లీ కేంద్రం నుంచి అమరావతి, పోలవరానికి నిధులు తీసుకు వచ్చి పనులు ప్రారంభించడంపై హర్షం వ్యక్తం చేశారు. రహదారులపై గుంతలు పూడ్చడం 80% పూర్తయిందన్న జీవీ అవే పనులు వైకాపా హయాంలో ఎందుకుచేయలేదో చెప్పాలన్నారు. వైకాపా 5 ఏళ్ల పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కేటాయించిన లక్షా 14వేల కోట్లు పక్కదారి పట్టించడం దుర్మార్గమన్నారు. మూలధన వ్యయం మాట పట్టక అప్పులు పెంచి రాష్ట్రాన్ని దివాళా తీయించారని మండిపడ్డారు. చివరకు ఆస్తులు తాకట్టు పెట్టారను గుర్తు చేశారు. అలాంటి పరిస్థితుల్లో కూటమి వచ్చాక తిరిగి మూలధన వ్యయం పెచారని, విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం శుభపరిణామంగా పేర్కొన్నారు. 5ఏళ్ల వైకాపా పాలనలో పిల్లలు చదువుకోవడానికి కనీస వసతుల్లేకుండా చేశారని, బీసీ, ఎస్సీ హాస్టళ్ల ను గాలికి వదిలేశారన్న జీవీ జగన్ జల్సాలకు మాత్రం వందల వేల కోట్లు దుబారా చేశారని ఆవే దన వ్యక్తం చేశారుపెన్ను, పేపర్లకు రూ.9.74కోట్లు తగలేశారని, ప్యాలెస్‌కు ఇనుప ఫెన్సింగ్ కోసం 12.5 కోట్లు ఖర్చు చేశారన్నారు. సర్వేరాళ్ల మీద ఫోటోలు వేసినందుకు 700కోట్లు పెట్టా రని ఆలానే ఫోటోల పిచ్చికి వేల కోట్లు ఖర్చు చేశారు గానీ విద్యార్థుల చదువుల పట్టించుకోలేదన్నారు. నాసిరకం మద్యం వల్ల 35 లక్షల మంది అనారోగ్యంతో ఆస్పత్రుల పాలవడం పట్టించుకోలేదన్నారు. ఇంకా సిగ్గు లేకుండా 30ఏళ్లు ఉంటామం టున్నారని. 151 నుంచి 11కి పడేసిన బుద్ధి మారలేదన్నారు. ఇంకా ఏ మొహం పెట్టుకుని మాట్లాడుతున్నారు? దోచుకోవడం తప్ప ప్రాజెక్టులు పూర్తి చేద్దాం, రైతులకు నీళ్లు ఇద్దామని ఏరోజైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. పోలవరం సహా అన్ని ప్రాజెక్టులు పూర్తి చేయబోతున్నాం. నదుల అనుసంధానం పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాలని వడివడిగా అడుగులు వేస్తున్నామన్నారు. తిరిగి దేశంలోనే వ్యవసాయాన్ని నంబర్-1 చేయాలని సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం రాకతో శాంతిభద్రతలు తిరిగి అదుపులోకి వచ్చాయని, ప్రజల ధనమానప్రాణాలకు రక్షణ కల్పిస్తున్నారని తెలిపారు. లోకేష్ విద్యామంత్రి అయ్యాక మళ్లీ నాణ్యమైన విద్యకు ప్రభుత్వ బడులను కేరాఫ్‌గా మార్చాలని కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. జీవో 117 రద్దు చేసి ప్రభుత్వ బడులకు తిరిగి ప్రాణం ఇచ్చారన్నారు. టాప్-100 విశ్వవిద్యాలయాల్లో ఏపీ నుంచి కూడా ఉండాలని మంత్రి లోకేష్ ప్రయత్నం చేస్తున్నారని జీవీ ఆంజనేయులు తెలిపారు.

# ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ స్థాపించుకున్న ఆర్టీసీ ఉద్యోగులు

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 4)

ఏపీ పిటిడి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ బాపట్ల జిల్లా నూతన కమిటీ పరిచయ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, బాపట్ల డిపో ఉద్యోగులు,చీరాల డిపో ఉద్యోగులు, రేపల్లె డిపో ఉద్యోగులు ఎస్సీ ,ఎస్టీ కమిటీ సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు. జిల్లా సెక్రటరీగా ఎస్ విజయలక్ష్మిని జిల్లా ప్రెసిడెంట్‌గా రాజేష్‌ని వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కృపాదనంని ఎన్నుకున్నారు. అనంతరం విజయలక్ష్మి , రాజేష్,ప్రపాదం డిపో కమిటీ బాడీని వేశారు. బాపట్ల డిపో సెక్రటరీగా అమర్ చందు, డిపో ప్రెసిడెంట్‌గా జూలీ రాణిని, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అంబేద్కర్‌ని ఇంకా కొంతమంది సభ్యులను డిపో కమిటీగా ఎన్నుకున్నారు. బాపట్ల డిపో మేనేజర్‌కి డిపో కమిటీని ఎస్ విజయలక్ష్మి,రాజేష్, కృపా దానం కలసి డిఎం కి పరిచయ కార్యక్రమం చేశారు. బాపట్ల జిల్లా నుంచి ఎస్సీ,ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ 2409/90 సభ్యులు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించి బాపట్ల జిల్లాకి వెన్నుదన్నుగా నిలబడిన ఉమ్మడి జిల్లా సెక్రెటరీ రవి కిరణ్‌కి, ప్రెసెంట్ చిట్టిబాబుకి రాష్ట్ర కమిటీ నాయకులు జి.వి రావు, ఆర్ఎస్ రావు,ఏమి రాజుకి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని బాపట్ల జిల్లా సెక్రటరీ ఎస్ విజయలక్ష్మి తెలిపారు.




# ఇరు వర్గాల ఆమోదంతో కేసుల పరిష్కారం కక్షిదారులందరూ సహకరించాలి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ భారతి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 4)



ఇరు వర్గాల ఆమోదంతో కేసుల పరిష్కారానికి కక్షిదారులందరూ సహకరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ. భారతి అన్నారు. ఈ నెల 8వ తేదీ రెండోవ శనివారం దేశవ్యాప్తంగా నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా ప్రకాశం జిల్లా వ్యాప్తంగా అన్ని న్యాయస్థానాలలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని కేసుల పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా రాజీ పడదగిన అన్ని క్రిమినల్ కేసులు, మోటారు వాహన ప్రమాద బీమా పరిహారపు చెల్లింపు కేసులు, చెక్ బౌన్స్ కేసులు, వివాహ సంబంధ వ్యాజ్యాలు, అన్ని రకాల సివిల్ కేసులు ఇరువురి యొక్క ఆమోదంతో పరిష్కరించబడతాయని ఈ అవకాశాన్ని న్యాయస్థానాలలో పెండింగ్ కేసుల్లో ఉన్నవారు ఉపయోగించుకొని వ్యాజ్యాలను పరిష్కరించుకోవాలని అన్నారు. లోక్ అదాలత్ లో పరిష్కరించుకున్న కేసులలో తీర్పు అంతిమ తీర్పు అని అన్నారు మరియు కోర్టులలో చెల్లించిన కోర్టు ఫీజును తిరిగి పొందవచ్చునని తెలియజేశారు. ప్రీ సిట్టింగ్ రూపంలో ఇరు వర్గాల ఆమోదంతో ముందస్తుగా వ్యాజ్యాలు పరిష్కారానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంబంధిత న్యాయవాదులు, మీడియేషన్ న్యాయవాదులు సహకరిస్తారని తెలియజేశారు. అదేవిధంగా పోలీస్ అధికారులు ప్రభుత్వ అధికారులు న్యాయవాదులు ఎక్కువ సంఖ్యలో కేసుల పరిష్కారానికి సహకరించాలని అన్నారు.

# ప్రతి ఒక్కరు క్లాత్‌తో చేసిన సంచులు వాడాలి

## నగర కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 4)

ఒంగోలు నగరంలో నగర కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నగరంలోని హొటల్స్, రెస్టారెంట్లు, కర్రీస్ పాయింట్స్, తోపుడు బండ్లపై తనిఖీ చేసి ప్లాస్టిక్ కవర్లను పట్టుకోవడం జరిగింది .కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఎక్కడా కూడా ప్లాస్టిక్‌ను వాడకూడదని దానివల్ల ప్రమాదం పొంచి ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా క్లాత్‌తో చేసిన సంచులను వాడాలని ఎక్కడైనా షాపుల్లో ప్లాస్టిక్ కనిపించిన వారిపై చర్యలు తీసుకొని జరిమానా వేయడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. సుమారు 33,200 వరకు ఫైన్లు విధించినట్లు, 150 కేజీలు ప్లాస్టిక్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ డి.కొండయ్య, సానిటరీ సూపర్వైజర్ నూకతోటి పిచ్చయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్లు ఎస్కే బాబ్జి, ఎం. శ్రీనివాసరావు, కే. ఆంజనేయులు, డి.వి. సుబ్బయ్య, డి. శ్రీనివాసరావు, సానిటరీ సెక్రెటరీ సుమారు 60 మంది సిబ్బంది పాల్గొన్నారు.









# ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు




(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 4)

మండలంలోని నాగిరెడ్డిపాలెం చెరువుకు సమీపంలో మంగళవారం ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. పొలం నుంచి సిరిగిరి పెద్ద నరసింహ తన ఇంటికి వెళుతుండగా ప్రమాదవశాత్తు ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. పెద్ద నరసింహకు స్వల్ప గాయాల య్యాయి స్థానికులు 108 వాహనానికి సమాచారం ఇవ్వటంతో పెద్ద నరసింహం ను ఏరియా వైద్యశాలకు తరలించారు.

# శ్రీహరి రాయల్‌ను పరామర్శించిన ఆకుపాటి




(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 4)

రాయలసీమ బలిజ బలిజ మహాసభ అధ్యక్షులు వెలిశెట్టి శ్రీహరి రాయలను మంగళవారం ఇటీవల కాలేయ వ్యాధితో బాధపడుతున్న శ్రీహరిని నెల్లూరులోని ఆయన నివాసంలో ప్రకాశం జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ పరామర్శించడం జరిగిందని ఆయన తెలిపారు.

# చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను పరిశీలించి ఎంపీడీఓ





(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, మార్చి 4)

మండలంలోని చిలంకూరు గ్రామ పంచాయతీ పరిధిలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను మళ్ళీ పూర్తి స్థాయి లో వినియోగంలోకి తీసుకుని వచ్చేవిధంగా గ్రామ పంచాయితీ చర్యలు చేపట్టింది. ఇటీవల జిల్లా కలెక్టర్ వీటి పని తీరుపై ప్రత్యేక పరిశీలిస్తున్న నేపథ్యంలో మరిపూడి మండలం ఎంపీడీఓ యన్. జగదీష్ మండలంలోని అన్ని షెడ్‌లని, తనిఖీ నిర్వహించాడు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి పార్టీ ప్రెసిడెంట్ గుడే వెంకట్రావు , నాయకులు మాకినేని శ్రీను, పంచాయతీ కార్యదర్శి శ్రీను పాల్గొన్నారు.

# వెలుగొండ ప్రాజెక్టుపై మాట్లాడే అర్హత మీకుందా...?



**అమావాస్య పున్నానికి పూర్తి చేస్తామని చెప్పింది మీ నాయకుడు కాదా**
**ప్రాజెక్టుపై మీరు మాట్లాడుతుంటే గురువింద శాస్త్రం గుర్తొస్తుంది**
**మా ఎమ్మెల్యే పై తప్పుడు మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకోం**
**వై పాలెం నియోజకవర్గ టీడీపీ నాయకులూ..**
**అహంకారాన్ని తగ్గించుకోండి**

**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మార్చి 4)**

వెలుగొండ ప్రాజెక్టుపై సుద్దులు చెప్పే అర్హత మీకు లేదని వెలుగొండ ప్రాజెక్టును పూర్తి కాకుండా సర్వనాశనం చేసింది మీ ప్రభుత్వం కాదా, అమావాస్య పున్నానికి పూర్తి చేస్తామని కాలయాపన చేసి పబ్బం గడుపుకుంది మీ నాయకుడు చంద్రబాబు కాదా అంటూ పెద్దారవీడు మండల వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం మండలంలోని దేవరాజుగట్టు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ధ్వజమెత్తారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో వ్యవస్థలను సర్వనాశనం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని కూని చేసి పబ్బం గడుపుకుంటూ నేనే ఎమ్మెల్యేను అంటున్న తెలుగుదేశం పార్టీ నాయకుడు వెలుగొండ ప్రాజెక్టుకు ఎందుకు సరిపడ నిధులు తీసుకొని రాలేకపోయారని వారు ప్రశ్నించారు. అధికారం ఉంది కదా అని ఎమ్మెల్యేపై అవాకులు, చవాకులు పేలితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు...మీ స్థాయిని మరచి మీరు మాట్లాడే వ్యాఖ్యలు సభ్య సమాజం ఛీ కొట్టే లాగా ఎమ్మెల్యేను మాట్లాడే స్థాయి మీది కాదని, తొమ్మిది నెలలలో రేషన్ బియ్యం, ఇసుక, మద్యం అక్రమ వ్యాపారాల ద్వారా వస్తున్న కమిషన్లతో బ్రతికే దళారులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నిస్తున్న తాటిపత్రి చంద్రశేఖర్ మాటలకు సమాధానం చెప్పలేక అవాకులు చవాకులు పేలుతున్నారని వారు ఎద్దేవ చేశారు. నోరుందని స్థాయిని మించి మాట్లాడితే తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఓట్లు వేసి ఎన్నుకొన్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖరును కాదని అధికారులు తప్పు చేస్తున్నారని దానికి తగిన మూల్య చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

ప్రోటోకాల్ ప్రకారం ఎమ్మెల్యే గారిని పిలవాల్సిన బాధ్యత అధికారులది కాదా అన్నారు. కొంతమంది టీడీపీ నాయకులు నోరుందని మైకు ఉందని ఇష్టారాజ్యంగా మాట్లాడితే ఊరుకోము అన్నారు. జడ్పిటిసి ఏరువ చలమారెడ్డి మాట్లాడుతూ అధికారంలో ఉన్న టీడీపీ నాయకులు కేంద్ర ప్రభుత్వ నిధులైన ఉపాధి హామీ పనుల నిధులతో రోడ్లు వేసి రాష్ట్ర ప్రభుత్వ నిధులతో వేశామని గొప్పలు చెప్పుకుంటున్నారు. టీడీపీ నాయకులు ప్రతి గ్రామంలో బెల్టు షాపులు పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ఇలాంటి పనులలో మీరు చేసేది ఆరి చేరారే తప్ప నియోజకవర్గంలో అభివృద్ధి చేసింది శూన్యమేనన్నారు. అభివృద్ధి అంటే మద్యం షాపులను ఎక్కువగా పెట్టటమేనా..

ప్రతిపక్షంలో ఎవరు ఉన్న ప్రశ్నిస్తారు. అభివృద్ధి చేయమని అడుగుతారు. ఎమ్మెల్యే సొంత డబ్బులు ఖర్చు పెట్టుకొని కార్యక్రమాలు చేసుకుంటున్నారు. మీరే అన్యాయాలు, దుర్మార్గాలు, దొంగ వ్యాపారాలు చేస్తున్నారు. ఇష్టారాజ్యంగా ఎమ్మెల్యే మీద మాట్లాడడం పద్ధతి కాదు. పద్ధతి నేర్చుకొని పద్ధతిగా మాట్లాడండి అన్నారు. సుంకేసుల సర్పంచ్ గుడ్డెపోగు రమేష్ మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టుపై మాట్లాడే అర్హత తెలుగుదేశం పార్టీ నాయకులకు లేదని, వెలుగొండ ప్రాజెక్టును సర్వనాశనం చేసింది గత మీ ప్రభుత్వంలో కాదా అన్నారు. ప్రాజెక్టుపై బహిరంగవి చర్చకు సిద్ధమేనని అందుకు తగిన ఏర్పాట్లు మేమే చెప్తాము దానికి రెడీగా ఉన్నారా అని అన్నారు. మీరు మంత్రులను మీ ఇంఛార్జిని ఎవరినైనా తెచ్చుకోండి మా ఎమ్మెల్యే అడిగిన ప్రశ్నలకు జవాబు చెబితే చాలు అన్నారు. మీకు దమ్ము ధైర్యం ఉంటే మీరు ఎక్కడికి తీసుకొని రమ్మన్న మా ఎమ్మెల్యేను తీసుకొని వస్తాము అక్కడే తెల్చుందాం అంతే తప్ప ఎమ్మెల్యే గారిని ఎలా పడితే అలా మాట్లాడితే ఊరుకోమని వైసీపీ నాయకులు అన్నారు. మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు పాలగిరి వెంకట రామాంజిరెడ్డి మాట్లాడుతూ రాష్టంలో సూపర్ సిక్స్ అమలు చేయలేని మీ ముఖ్యమంత్రి ప్రజలను వంచించింది నిజం కాదా అన్నారు. ఆడలేక మద్యలో దరువు అన్నట్లు ముందు మీరిచ్చిన వాగ్దానాల్ని నెరవేర్చండి ఆ తర్వాత ఏదైనా మాట్లాడండి అని అన్నారు. మండల ఉపాధ్యక్షులు తోకల ఆవులయ్య యాదవ్ మాట్లాడుతూ అభివృద్ధిపై దృష్టి పెడితే దానికి మేము సహకరిస్తామని ఏమి చేయలేక ఇలా ఎదురు తిరిగి నోరు పారేసుకోవడం వలన ఉపయోగం లేదని మా ఎమ్మెల్యే తాటిపర్తిపై ఒక్క మాట మాట్లాడిన సహించబమని అన్నారు. పాత్రికేయల సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి ఏలూరు వెంకట నారాయణరెడ్డి,జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు వెన్నా శివ కృష్ణారెడ్డి,దివ్యాంగుల నియోజకవర్గం అధ్యక్షులు గుర్రం ముత్యాలయ్య యాదవ్, వైస్ ఎంపీపీ గుండారెడ్డి వెంకటేశ్వరరెడ్డి,ఏరువ శేష సేనారెడ్డి,కంచర్ల కేశయ్య, షేక్ బుజ్జి,సర్పంచులు బలుసుపాటి నాగరాజు,గుంటు దానమయ్య, భాస్కర్ రెడ్డి,రాఘవరెడ్డి శివారెడ్డి,మారంరెడ్డి , నాగార్జున రెడ్డి,శివారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## రామాయపట్నంలో భేటి బచావో భేటి పడావో





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 4)**

మండలంలోని ఉలవపాడు ప్రాజెక్టు పరిధిలో ఉన్న వీరేపల్లి సెక్టార్ లోని రామాయపట్నంలో సి డి పి ఓ టి. అరుణ ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఎ నాగలక్ష్మి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లులకు చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి, బాల్య వివాహాల వలన కలిగే అనర్థాల గురించి సూపర్వైజర్ విజయలక్ష్మి వివరించారు. ఆరోగ్య మహిళ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో యోగ, ర్యాలీ మరియు మానవహారం చేయించి కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. వెలుగు రూపంలో కొవ్వొత్తులతో అవగాహన కల్పించారు. దత్తత గురించి, ఎమర్జెన్సీ ఫోన్ నెంబర్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వీరేపల్లి సెక్టార్ సూపర్వైజర్ ఎ విజయలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు, తల్లులు, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

## కూలీలు రోజుకు కనీసం నాలుగు గంటలు పని చేయాలి

**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు పర్యవేక్షించిన కందుకూరు పద సంచాలకులు ఏపీడి బాబురావు**







**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 4)**

మండల కేంద్రమైన ఉలవపాడులో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను మంగళవారం రోజున కందుకూరు పద సంచాలకులు ఏపిడి బాబురావు పర్యవేక్షించి మస్టర్లు వెరిఫికేషన్ జరిపి కూలీలు రోజుకు కనీసం నాలుగు గంటలు పని చేయాలని ఆయన తెలిపారు. నిర్దేశించిన కొలతల ప్రకారం పని చేస్తే కూలీలకు కూలి వేతనం రూ.300లు వచ్చే విధంగా ఏ విధంగా పనిచేయాలని తగిన సూచనలు, సలహాలు ఇచ్చి జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో ప్రతి ఒక్కరూ పని కల్పించుకొని ఉన్నతిగా జీవించాలని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి హామీ మేటీలు ఉదయం 6 నుండి 10 గంటల వరకు కూలీలు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ పర్యవేక్షణలో టిఏ రసూల్, ఫీల్డ్ అసిస్టెంట్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## దశదినకర్మలో కదిరి పార్థసారథి



**(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 4)**


సిఎస్‌పురం మండలంలోని కిష్టంనాయునిపల్లె గ్రామానికి చెందిన తులాబందుల చిన గురవయ్య దశ దిన కర్మ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఎస్ పురం కదిరి బాబురావు విద్యాసంస్థలు సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారథి పాల్గొని చిన గురవయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ ఫార్మసీ యండి చలమయ్య నాయుడు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు బోయళ్ళ నారాయణ రెడ్డి, కదిరి రమణయ్య, చెరుకుపల్లి వెంకటరెడ్డి,ఉప సర్పంచ్ టి బాబురావు, పట్నం తిరుపతయ్య, సంగిశెట్టి పిరయ్య ,మాజీ ఎంపీటీసీ మూరం కాశిరెడ్డి,మునగల నారాయణ రెడ్డి ,కుక్కా తిరుపతయ్య, తులాబందుల శ్రీను,బిటి రెడ్డి, హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నేతలకు సత్కారం



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మార్చి 4)**

వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షుడు వై యస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆశీస్సులతో యర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గ, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షుడిగా నియమితులైన జిల్లా ఇంటిలెక్చురల్ ఫోరం అధ్యక్షులు అంగిరేకుల ఆదినారాయణ యాదవ్, అంగన్‌వాడీ నియోజకవర్గ అధ్యక్షురాలుగా వనపర్తి మాలతిలను నియమించిన సందర్భంగా వారిని శాలువా, పూల దండలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు వెన్నా శివ కృష్ణారెడ్డి, ఆయనతో పాటు దివ్యాంగుల నియోజకవర్గ అధ్యక్షులు గుర్రం ముత్యాలయ్య యాదవ్, వైస్ ఎంపీపీ గుండారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు తోకల ఆవులయ్య యాదవ్, ఏరువ శేష సేనారెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు పాలగిరి వెంకట రామాంజిరెడ్డి, సర్పంచులు గుడ్డెపోగు రమేష్, మూల రమణారెడ్డి, బెజవాడ ఆదాం, కంచర్ల కేశయ్య, మూల సత్యంరెడ్డి, మారంరెడ్డి శివారెడ్డి, పోడతారుపు గంగూలీ యాదవ్, బాలరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఆలపాటి రాజాకు వినుకొండ టీడీపీ నేతల అభినందనలు



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 4)**

ఉమ్మడి కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో రికార్డుస్థాయిలో అధిక్యంతో భారీ విజయం సాధించిన కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ప్రత్యర్థులు ఎవరికీ అందనిరీతిలో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం గుంటూరు లక్ష్మీపురంలో ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ వినుకొండ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు పంచుమర్తి భూపతిరావు, డీసీ ఛైర్మన్ గంగినేని రాఘవరావు, సీనియర్ మేనేజర్ జీవీ రమణారావు, మేనేజర్ రమేష్, దిలీప్ కుమార్, తదితరులు ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

## స్కూల్స్, కాలేజీలలో వక్తృత్వపు పోటీలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 4)**

8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు పోలీస్ అధికారులు, సిబ్బంది మంగళవారం పాఠశాల, కళాశాల విద్యార్థినులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. వక్తృత్వ పోటీల్లో పాఠశాల, కళాశాలల విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సోషల్ మీడియాలో మహిళల గోప్యతకు డిజిటల్ భద్రత అవసరం. ఆత్మరక్షణ అనేది ఒక ఎంపిక కాదు అవసరం. మహిళలకు సురక్షితంగా పనిచేసే ప్రదేశం-వేధింపుల పై మౌనాన్ని వీడడం. బహిరంగ ప్రదేశాల్లో మహిళలు సురక్షితం-సవాళ్లు, పరిష్కారాలు. మహిళల భద్రతకు భరోసా ఇవ్వడంలో పురుషుల పాత్ర అనే అంశంపై వక్తృత్వ పోటీలను నిర్వహించారు. సమాజంలోని మహిళలో ఆత్మస్థైర్యాన్ని, మహిళల శక్తిని, స్వీయ రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించడమే ప్రధాన ధ్యేయమని, మహిళా సమస్యల పరిష్కారంనకు విద్యార్థుల యొక్క ఆలోచనలు, వారి నైపుణ్యం వెలికితీయడానికి వక్తృత్వ పోటీలు ఎంతగానో దోహదపడుతాయి. ఇలాంటి కార్యక్రమాల వల్ల సమాజంలో మార్పు వస్తుందని, ప్రతి విషయంలోనూ చర్చించడం వల్ల లింగ వివక్ష లాంటి మహిళా వ్యతిరేక చర్యలు రూపుమాపడానికి ఇలాంటి ఉపన్యాసాలు, కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని, విద్యార్థులు అతిగా సెల్ ఫోన్స్ వాడరాదని, ఫోన్లో అనవసరమైన, తెలియని వాటి జోలికి వెళ్ళరాదని, సైబర్ నేరాల పట్ల విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండాలన్నారు. సోషల్ మీడియాలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు. పోలీసు శాఖ మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఎల్లవేళలా పోలీస్ సిబ్బంది సహాయం, సహకారాలు ఉంటాయని తెలిపారు. మహిళలు, చిన్నారులకు అత్యవసర సమయంలో సహాయం కొరకు హెల్ప్‌లైన్ నెంబర్లకు కాల్ చేసి పోలీసులు సహాయం పొందాలన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్:1098, ఉమెన్ హెల్ప్ లైన్:181, పోలీస్ హెల్ప్ లైన్:100, 112, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్:1930, పోలీస్ కంట్రోల్ రూమ్ : 9121102266 తెలియజేశారు.








On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

## క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్న జిల్లా పోలీస్‌లు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 4)

జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బంది కలసి జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు. పరీక్ష రాసే విద్యార్థులు ఎలాంటి సెల్ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో పరీక్షలు జరిగే సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసివేసే విధంగా చర్యలు తీసుకున్నారు. పరీక్షా సమయంలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూస్తున్నారు. పరీక్ష పూర్తయ్యేవరకు సిబ్బంది అందరు అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తూ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా జరగడానికి పోలీస్ శాఖ తరపు నుండి అన్ని చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా ఏ పరీక్షా కేంద్రం వద్దయినా ఎటువంటి చిన్న ఘటన జరిగిన వెంటనే డయల్ 112, 100 లేదా జిల్లా పోలీస్ వాట్సాప్ 9121102266 కు సమాచారం అందించాలన్నారు.






# మహిళా ఉద్యోగులకు క్రీడలు, సాంస్కృతిక పోటీలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 4)

ఈ నెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ప్రకాశం జిల్లా యన్‌జీవో సంఘ ఆధ్వర్యంలో మార్చి,5, 6వ తేదీలలో ప్రకాశం జిల్లాలోని మహిళా ఉద్యోగులకు క్రీడలు ,సాంస్కృతిక పోటీలు ఏర్పాటు చేశారు. జిల్లాలోని మహిళా ఉద్యోగులు అందరు పాల్గొని క్రీడలు విజయవంతం చేయవలసిందిగా కోరారు. క్రీడల్లో పాల్గొని విజయం సాధించిన ఉద్యోగినులకు ప్రకాశం జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఏడో తేదీన బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలకు ప్రకాశం జిల్లా ఎస్పీ , ఇతర జిల్లా అధికారులు పాల్గొనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని మహిళా ఉద్యోగులందరూ ఈ మూడు రోజులలో క్రీడలలో పాల్గొని, సభా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# సాంకేతిక లోపంతో తుఫాన్ వాహనం దగ్ధం



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, మార్చి 4)

కనిగిరి నుంచి తుఫాన్ వాహన మరమ్మత్తుల నిమిత్తం కర్నూలు వెళుతుండగా కంభం రోడ్‌లో శ్రీరంగాపురం హాజీపురం మధ్యలో సోమవారం అర్ధరాత్రి సమయంలో ఏపీ27వీఏ1299 సయ్యద్ హనీఫ్ తుఫాను వాహనానికి సాంకేతిక లోపంతో పెద్దగా మంటలు చెలరేగగా డ్రైవర్ గమనించి వాహనం నుండి దిగి అప్రమత్తమయ్యారు. వాహనం మంటలు అధికమవగా హనుమంతుడుపాడు మండలం పోలీస్ శాఖ వారికి సమాచారం అందజేసారు. హుటా హుటిన ప్రమాద స్థలానికి చేరుకొని ఎస్సై మాధవరావు ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందజేయడంతో మంటలను అదుపు చేశారు. వాహనంలో డ్రైవర్ మాత్రమే ఉండటంతో ఎటువంటి ప్రాణా నష్టం జరగలేదు.

# బాల, బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలి



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 4)

మండలంలోని మాలపాడు సచివాలయంలో మంగళవారం అంగన్‌వాడీ సూపర్వైజర్ రమాదేవి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవంలో భాగంగా పౌష్టిక ఆహారం గురించి అవగాహన తెలిపారు. రమాదేవి మాట్లాడుతూ చిన్న వయసు నుండి మిల్లెట్స్, న్యూట్రిషన్ ఫుడ్ తీసుకోవడం వలన ఎంతో దృఢంగా మరియు శక్తివంతంగా ఉంటారని చిన్న వయసు నుండి వారికి అలవాటు చేయాలని తల్లిదండ్రులకు తెలిపారు. అనంతరం బాల్య వివాహాలు, చిన్నపిల్లల మిద జరిగే లైంగిక దాడులు గురించి విద్యార్థి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అలాగే గర్భిణులు పౌష్టిక ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం, ప్రెగ్నెన్సీ సమయంలో మహిళలు సమతులాహారం తీసుకుంటే తల్లి ఆరోగ్యానికి బిడ్డ ఎదుగుదలకు మేలు జరుగుతుంది. ఈ సమయంలో గర్భిణులకు తగినంత మొత్తంలో ప్రోటీన్, న్యూట్రిషన్ ఆహారం చాలా ముఖ్యం అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్, ఎమ్మెస్‌కేలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం

## ఏవో సుగుణా బేగం



(షణ్ముఖ వెలుగు, నూజెండ్ల, మార్చి 4)

రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని మండల వ్యవసాయ అధికారిణి సుగుణా బేగం షేక్ అన్నారు. మండలంలోని చింతలచెరువు రైతు సేవా కేంద్రాలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమాన్ని ఆమె పర్యేక్షించారు. రైతులందరూ సామూహికంగా ఒకేసారి ఎలుకల నివారణకు బ్రోమోడయోలిన్ మందు వినియోగించడం వలన వాటిని నివారించుకోవచ్చునని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా బ్రోమోడయోలిన్ మందును వంద శాతం రాయితీపై సరఫరా చేయడం జరుగతుందన్నారు. బ్రోమోడయోలిన్ విషపు ఎర వాడేటప్పుడు విషం కలపని ఎర ద్వారా ఎలుకలను మచ్చిక చేయనవసరం లేదన్నారు. గట్లపై గడ్డి కలుపు లేకుండా శుభ్రపరచుకోవాలన్నారు. గట్ల సంఖ్యను పరిమాణాన్ని వీలయినంత వరకు తగ్గించడం ద్వారా ఎలుకల నివాస స్థావరాలను తగ్గించవచ్చు అన్నారు. ఒక్కొక్కరుగా మందు పెడితే ఎలుకలు పక్క పొలంలోకి వలస వెళ్లి, మందు ప్రభావం తగ్గాక తిరిగి వచ్చి పంట నష్టం కలిగిస్తాయన్నారు. ఎలుకల మందు కలిపిన నూకలను పేపర్‌లో చిన్న చిన్న పొట్లాలుగా కట్టి ఎలుకల సజీవ బొరియలలో వేసి, బొరియలను మట్టితో పూడ్చి పెట్టాలన్నారు. మందు తిన్న ఎలుకలు రక్తం గడ్డకట్టి కదలలేని స్థితికి చేరి చనిపోతాయని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వై.గోపి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ వెంచర్లపై వెంటనే చర్యలు తీసుకుంటాం

## కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 4)

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని అక్రమ వెంచర్లపై, చట్ట ప్రకారం లేని వాటిపై తక్షణమే చర్యలు తీసుకొని సదరు భూములు అసైన్ భూములు అయినట్లయితే మున్సిపాలిటీ పరిధిలోని అన్నిటిని మున్సిపాలిటీ స్వాధీనం చేసుకుంటుంది మున్సిపాలిటీ లేనిది రెవెన్యూ శాఖకు అప్ప చెప్పే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు. అక్రమ వెంచర్ల వలన ప్రభుత్వ ఆదాయానికి గండిపడి మరియు పేద అమాయక ప్రజలు మోసపోయి బలి అయిపోతున్నారని, ప్రజలు ప్లాట్ లోనే వారు చట్ట ప్రకారంగా అనుమతి కలిగిన వెంచర్ల లోనే ప్లాట్లలోని ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంతోషంగా ఇల్లు కట్టుకోవాలన్నారు. అక్రమ వెంచర్లలో ప్లాట్లలో మోసపోయి ఇబ్బందులు పడుతున్నారు. వెంచర్లు వేసే యజమానులు చట్ట ప్రకారమైన రోడ్లు కాలువలు కరెంటు స్తంభాలు వీధి దీపాలు లాంటి మౌలిక వసతులతో వెంచర్లు వేయాలని అక్రమ వెంచర్లు వేసి ఇబ్బందులు పడవద్దని హితవు పలికారు. అక్రమ వెంచర్లను గుర్తింపు చేయమని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశించారు.

# మెరిట్ విద్యార్థినికి విసి ప్రసంశలు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 4)

**డిగ్రీలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థిని** జయలక్ష్మి కి వైస్ ఛైన్సలర్ ప్రశంసా పత్రం, జ్ఞాపికను మంగళవారం అందజేశారు. కనిగిరిలోని వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాలలో ప్రథమ ర్యాంకు సాధించిన జయలక్ష్మి ని ఆంధ్రకేశరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ విద్యార్థినిని అభినందించారు. విద్యార్థినులు పోటీ పరీక్షల్లో ప్రథమంగా నిలవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రామన విజయలక్ష్మి, యూనివర్శిటీ ఓఎస్‌డి రాజు, ప్రిన్స్‌పాల్ వెంకటేశ్వర్లు, రామన వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

